ఈనాడు శ్రీకాకుళం

బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు

బ్యాంకుల విలీనాలొద్దు



7 లో

దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా జాతీయ బ్యాంకుల అధికారులు, ఉద్యోగులు మంగళవారం శ్రీకాకుళంలో ఆందోళన నిర్వహించారు. బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీన ప్రక్రియ వద్దంటూ నినదించారు. ఎస్‌బీఐ ప్రధాన శాఖ ఎదుట ధర్నాలో నినాదాలు చేస్తున్న అన్ని బ్యాంకుల ఉద్యోగులను ఇక్కడి చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం



ఆకాశలఖవరంలో ప్రభుత్వ భూముల్లో తవ్విన చెరువులు

అక్కడ... అక్రమం ఆ 'మోదమే'!

- యథేచ్ఛగా ప్రభుత్వస్థలాల ఆక్రమణ
- ఆపై దొంగపట్టాల సృష్టి
- అస్సలు పట్టించుకోని అధికారులు
- నివేదికల తోనే సరి

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే

2012లో... సామాజిక పింఛన్లలో రూ.50 లక్షలు పక్కదారిపట్టించేశారు !

అంతకు ముందు... గృహనిర్మాణ పథకాల్లో రూ.70 లక్షల అక్రమం బయటపడింది


ఇంకోసారి... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.1.20 కోట్లు మాయం చేశారు

మరి ఇప్పుడో... ప్రభుత్వ భూములపై కన్నేశారు. ఒకటి కాదు రెండుకాదు ఏకంగా వందల ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు. గట్లు కట్టేశారు. చెరువులు చేసేశారు. పొలాలుగా మార్చేశారు. అయినా రెవెన్యూ యంత్రాంగం ఏమీ చేయలేకపోతోంది. ఎందువల్ల?...

- ఇదంతా జిల్లా మొత్తం కాదు...పోనీ మండలం మొత్తం కూడా కాదు. ఓ మారుమూల పల్లెలో కొందరి వల్ల ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకుంటున్నా అధికారులు వెళ్లి వెనుదిరగడం తప్ప ఇంతవరకు చర్యలు చేపట్టలేదు. వరుసగా నివేదికలు తయారు చేయటమే సరిపోతోంది.

సంతబొమ్మాళి మండలం ఆకాశలఖవరంలో జరుగుతున్న తంతు చూస్తే అధికారుల అండదండలు స్పష్టంగా తెలుస్తాయి. ఈ ఏడాది జూన్ 13న నౌపడా ఎస్ఐకి సంతబొమ్మాళి తహసీల్దార్ లేఖ రాశారు. ఆకాశలఖవరం (మిగతా 15వ పేజీలో)

చి'వరి' ఆశలు!!



వర్షపాతం ఇలా(మి.మీ.)


నెల	సాధారణం	కురిసింది
జూన్	134.9	106.4
జులై	189.4	206.4
ఆగస్టు	136.4	178.5

- ముదురుతున్న నారు
- ఊడుపుల్లో జాప్యం
- దిగుబడులపై కనిపించనున్న ప్రభావం

న్యూస్‌టుడే – రాజాం

వరుణుడు అన్నదాతలతో దోబూచులాడాడు. జూన్‌లో ముఖం చాటేసి జులైలో కాస్త కనికరించాడు. ఆగస్టులోనూ కాస్త అనుకూల వాతావరణం కనిపించడంతో రెండు వారాలుగా జోరుగా ఊడుపులు జరుగుతున్నాయి. అయినా ఇంకా సాధారణ విస్తీర్ణం చేరుకోలేదు. మొదట్లో వర్షాలు అనుకూలించక పోవడంతో వరి నారు చాలా వరకు ఎండిపోయింది. దీంతో రైతులు వరినారు కొరత ఎదుర్కొన్నారు. లక్ష ఎకరాలకు.. కాస్త అటు (మిగతా 15వ పేజీలో)

నియోజకవర్గాల వారీగా వరి సాగు ఇలా (హెక్టార్లలో)





13 లో

సమీక్షల హోరు ...పనులజోరు

ఏమయింది...ఎందుకిలా అయింది?

పార్వతి...ఇంటర్మీడియట్ రెండో ఏడాది చదువుతోంది
కళాశాలకని బయలుదేరి వెళ్లగా...
వారం రోజుల నుంచి ఆచూకీ లేదు
మంగళవారం ఓ తోటలో చెట్టుకు వేలాడుతున్న
ఆమె మృతదేహం కనిపించింది..
ఈ ఘటన పాతపట్నం మండలం పెద్దలోగిడి
ప్రాంతంలో కలకలం రేపింది. – న్యూస్‌టుడే, పాతపట్నం



3 లో



జిల్లా ప్రజాపరిషత్తు ఉన్నత పాఠశాల

వివిధ స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్రప్రభుత్వం అర్ధ వేతన సెలవులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చడంపై సంబంధిత వర్గాలు సంతోషం వ్యక్తంచేస్తున్నాయి. ఉపాధ్యాయ, ఉద్యోగులకు వివిధరకాల లబ్ధి చేకూర్చే నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం అర్ధ వేతన సెలవుల విషయంలో వాటిని నగదుగా మార్చుకొనే అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. దీనిపై సోమవారం ప్రభుత్వ ఉత్తర్వులు జీవో ఎం.ఎస్. నంబరు 148 విడుదల చేయడంతో జిల్లాలోని స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదవీవిరమణ సమయంలో ప్రత్యేక లబ్ధి చేకూరనుంది. ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మాత్రమే ఈ ప్రయోజనం పరిమితమవగా, ఉపాధ్యాయ సంఘాల కోరిక మేరకు స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న వేలమంది ఉపాధ్యాయులకు వర్తింపజేస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడంపై స్థానిక సంస్థల ఉపాధ్యాయ వర్గాలు ఆనందం వ్యక్తంచేస్తున్నాయి.

–న్యూస్‌టుడే, సోంపేట

అర్ధవేతన సెలవులకు ఆర్థిక ప్రయోజనం

- సర్వీసులో 300 రోజుల జీతం కలిసే అవకాశం
- స్థానిక సంస్థల ఉపాధ్యాయులకు తీపికబురు

అర్ధవేతనం సెలవులకు సంబంధించి పదవీవిరమణ సమయంలో 300 రోజుల వేతనాన్ని పొందే అవకాశం కొత్త ఉత్తర్వులమేరకు ఏర్పడింది. ఏడాదికి 20 రోజుల పాటు అర్ధవేతన సెలవులు ప్రతీ ఉపాధ్యాయుడు తీసుకొనే అవకాశముంది. అయితే ఈ సెలవులు వినియోగించే పరిస్థితి సాధారణంగా ఉండదు. సాధారణ సంపాదిత సెలవులు ఏడాదికి ఆరు ఉండడం, వివిధ బోధనేతర పనులు, సెలవు కాలంలో విధుల నిర్వహణ సమయంలో సమకూరే సంపాదిత సెలవులను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నగదుగా మార్చుకొనే అవకాశముంది. ఈ సెలవులు పదవీవిరమణ సమయంలో నగదుగా మార్చుకోవచ్చు. అప్పటివరకు ఆగకుండా రెండు, మూడేళ్లకోసారి సంపాదిత సెలవుల ద్వారా వెంటనే లబ్ధి పొందే పరిస్థితి ఉంది. అర్ధవేతన సెలవులను నగదుగా మార్చుకొనే అవకాశం ఉండడంతో పదవీవిరమణ సమయంలో అప్పటి మూలవేతనం మేరకు 300 రోజుల వేతనాన్ని నగదుగా అందుకునే అవకాశం ఏర్పడింది.

జిల్లాలో 14వేల మందికి పైగా లబ్ధి

జిల్లాలో పురపాలక సంఘాలు, పంచాయతీరాజ్‌కు సంబంధించి జిల్లా పరిషత్తు, మండలపరిషత్తులతో పాటు ఎయిడెడ్ పాఠశాలలు 3,487 ఉండగా అందులో 14వేల మందికి పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరికి సర్వీసు కాలంలో 600 రోజుల వరకు అర్ధవేతన సెలవులు వినియోగించుకొనే అవకాశముంది. 300 రోజులు వినియోగించుకున్నా మిగిలిన 300 రోజుల సెలవులను నగదుగా మార్చుకొనే అవకాశం ఏర్పడింది. అంటే పదవీవిరమణ సమయంలో ఉన్న మూలవేతనం మేర భారీగానే ఆర్థిక ప్రయోజనం లభించనుంది. ఈ సదుపాయం 2010 వరకు అందరి ఉపాధ్యాయులకూ ఉండగా తరువాత స్థానికసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులను తొలగించారు. దీన్ని పునరుద్ధరించాలని అప్పటి నుంచి ఉపాధ్యాయసంఘాలు ఆందోళన చేస్తుండగా ఎట్టకేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకోవడంతో ఉపాధ్యాయులకు ఆర్థికంగా భరోసా ఇచ్చినట్లైంది.

ఆర్థికంగా వెసులుబాటు



అర్ధవేతన సెలవులు సంపాదిత సెలవులుగా మార్చడంతో పదవీవిరమణ సమయంలో ఉపాధ్యాయులకు ఆర్థికంగా కొంత బాసట లభించినట్లవుతుంది. పదవీవిరమణ సమయంలో ఉన్న మూలవేతనానికి అనుగుణంగా 300రోజుల వేతనమందే అవకాశముండడం హర్షించదగ్గ విషయం. ఇప్పటివరకు కేవలం ఈ సదుపాయం ప్రభుత్వ ఉపాధ్యాయులకే పరిమితం కాగా కొత్త ఉత్తర్వుల మేరకు స్థానికసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు వర్తింపజేయడం నిజంగా శుభపరిణామం.

–నగిరి మోహనరావు, జిల్లా ప్రతినిధి, యూటీయఫ్

అదనపు ప్రయోజనం



మిగిలిన ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా స్థానికసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అర్ధవేతన సెలవులను నగదుగా మార్చుకొనే అవకాశం కల్పించడం సంతోషించదగ్గ విషయమే. దీనివల్ల ఉపాధ్యాయులకు 300 రోజుల అదనపు ప్రయోజనం సమకూరనుంది. ప్రస్తుతం ఉన్న సంపాదిత సెలవులతో కలిపి ఈ ప్రయోజనం సమకూర్చారు. సంపాదిత సెలవులను ఏడాదికి 15 రోజుల మేర నగదుగా మార్చుకొనే అవకాశం ఉండడంతో మిగులు సెలవులు పదవీవిరమణ సమయంలో నగదుగా మార్చుకోవచ్చు.

–రమేష్‌కుమార్ పాణిగ్రహి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పీఆర్టీయూ

ఉపాధ్యాయులకు బాసట



ప్రభుత్వ నిర్ణయంతో పదవీవిరమణ సమయంలో ఉపాధ్యాయులందరికీ ఒకేవిధమైన ప్రయోజనాలు కలిగించే అవకాశం ఏర్పడింది. ఏకీకృత సర్వీసుల నేపథ్యంలో ఇలాంటి ప్రయోజనం విషయంలో ప్రభుత్వం స్పందించడం హర్షణీయం. ఒకే వృత్తిలో వేర్వేరు విధానాలు అమలుచేస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. 2010 వరకు అమలులో ఉన్న అర్ధవేతన సంపాదిత సెలవులను పునరుద్ధరించడంతో ఆర్థికంగా కొంత ప్రయోజనం సమకూరినట్లయింది.

–గార రాజేష్, జిల్లా ప్రతినిధి, ఏపీటీయఫ్

దసరా నాటికి తరగతుల ప్రారంభానికి చర్యలు

షేర్‌మహ్మద్‌పురం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ తరగతులు ఈ విద్యాసంవత్సరం దసరా సెలవులు నాటికి జిల్లాలో షేర్‌మహమ్మద్‌పురంలోని కళాశాలకు కేటాయించిన భవనాల్లో ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకొంటున్నామని ట్రిపుల్‌ఐటీ సంచాలకులు సాసుబిల్లి హరశ్రీరాములు అన్నారు. ఎచ్చెర్ల మండలం షేర్‌మహ్మద్‌పురంలోని ట్రిపుల్‌ఐటీ భవనాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళంట్రిపుల్ ఐటీకి సంబంధించి నూజివీడులో 2300 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. వీరిలో ఈ విద్యాసంవత్సరంలో చేరిన వారిని జిల్లాలకు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. తరగతి గదులు, భోజనశాలలు, మరుగుదొడ్లు దాదాపుగా 95శాతం పనులు పూర్తయ్యాయని అన్ని పనులు తుది దశలో ఉన్నాయన్నారు. ట్రిపుల్‌ఐటీకి కేటాయించిన 200 ఎకరాలను జిల్లా యంత్రాంగం నుంచి తీసుకొని సరిహద్దు ప్రహరీ నిర్మించేస్తామని దీనిపై కలెక్టర్‌ను కలిసి చర్చిస్తామన్నారు.



మాట్లాడుతున్న సంచాలకులు సాసుబిల్లి హరశ్రీరాములు

ప్రారంభమైన బీఫార్మసీ రెండో విడత వెబ్‌కౌన్సెలింగ్

వెంకటాపురం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే : బీఫార్మసీ కోర్సులో ప్రవేశాలకు ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం రెండో విడత వెబ్‌కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. తొలిరోజు 11 మంది విద్యార్థులు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారు. బుధవారం కూడా వెబ్‌కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని సహాయ కేంద్రం జిల్లా సమన్వయకర్త టీవీ రాజశేఖర్ తెలిపారు. ● డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 29, 30 తేదీల్లో తుది విడత వెబ్‌కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని సహాయ కేంద్రం సమన్వయకర్త టీవీ రాజశేఖర్ తెలిపారు.



సంతకవిటి: కేఆర్‌పురం వద్ద పడిన గండిని బలంగా పూడ్చినప్పటికీ బలహీనమవుతున్న గట్టు

–న్యూస్‌టుడే, సంతకవిటి

నాగావళి నది పొడవు	తీర గ్రామాలు	వేగావతి, సువర్ణముఖి నదుల పొడవు	తీర గ్రామాలు
110 కి.మీ	55	15	6

ముందుంది ముప్పు

- నాగావళికి వరద వస్తే వణుకే
- బలహీనమవుతున్న తీర ప్రాంత గట్లు
- వేల ఎకరాలకు నష్టం
- బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

నదులు రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. సాగు, తాగునీరు అందించడంలో జీవనదులుగా పేరున్న నదులు నేడు రైతులను, తీరగ్రామాల ప్రజలకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. నదులకు చిన్నపాటి వరద వచ్చినా గట్లు బలహీనంగా ఉండటంతో పొంగి గ్రామాలు, పంటపొలాల్లోకి చొచ్చుకొచ్చి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఏళ్ల కిందట నిర్మించిన గట్లు రోజురోజుకూ కోతకుగురవుతున్నాయి. ఈ గట్లు ప్రవాహాన్ని తట్టుకునేలా ఉండకపోవడమే కాకుండా జారిపోతున్నాయి.

గట్లు ఏవి?..

సంతకవిటి మండలంలోని రంగరాయపురం- పీజే పేట, తమరాం-పోడలి, హొంజరాం - బూరాడపేట గ్రామాల మధ్య నాగావళి నదికి రక్షణ గట్టే లేదు. నదిలో 50వేల క్యూసెక్కులకు పైగా వరద వస్తే ఇక్కడ తీర గ్రామాల్లోకి వరద ప్రవేశిస్తుంది. నదిలో వచ్చిన వరద ప్రవాహానికి గ్రామ సమీపం వరకూ నది గట్లు, తీరం కోతకు గురవుతుంది. హుద్‌హుద్ సమయంలో నాగావళి నదిలో వచ్చిన భారీ వరదలకు రంగరాయపురం, పీజే పేట, తమరాం, మేడమిర్తి, బూరాడపేట, చిత్తారపురం, పోడలి, గుజ్జన్నపేట, గార్నాయుడుపేట తదితర గ్రామాల్లోకి వరద నీరు ప్రవేశిస్తుంది. ఆ సమయంలో విపత్తు స్పందన దళాలు స్పందిస్తే గాని ఆ గ్రామాలకు దిక్కుండదు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.



రంగరాయపురం-పీజేపేట గ్రామాల మధ్య..

చిన్నపాటి వరదొచ్చినా..

నాగావళి, సువర్ణముఖి, వేగావతి నదులకు చిన్నపాటి వరదొచ్చినా వంగర మండలంలోని పలు గ్రామాల్లోకి వరద నీరు ప్రవేశిస్తుంది. నాగావళికి వరదొస్తే వీవీఆర్‌పేట, రాజులగుమ్మడ, రుషింగి, శివ్వాం గ్రామాల్లోకి నీరు ప్రవేశిస్తుంది. ఇక్కడ ఏళ్ల కిందటే నాగావళి తీరం కోతకు గురైంది. హుద్‌హుద్ తుపాను సమయంలో గ్రామాల్లోకి వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఈ గ్రామాల ప్రజలంతా ఇళ్లపై 36 గంటలపాటు గడపాల్సి వచ్చింది. సువర్ణముఖికి వరద వస్తే కొప్పర, కొండశేఖరాపల్లి, శివ్వాం, వేగావతికి వరద వస్తే దేవకివాడ, వీఆర్‌పేట గ్రామాలకు ముంపు తప్పడం లేదు.



రాజులగుమడ వద్ద..

పొంచి ఉన్న ముప్పు

కేఆర్‌పురం వద్ద నాగావళి నదికి పడిన గండి వల్ల సమీప ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. 2014లో హుద్‌హుద్ తుపాను సమయంలో ఇక్కడ గట్టుకు గండి పడి భారీ నష్టం వాటిల్లింది. అప్పట్లో అధికారులు శాశ్వత పనులు చేపట్టకపోవడం వల్ల భయాందోళన చెందాల్సి వస్తోంది. ఈ ఏడాది జులైలో వచ్చిన వరదలకు మళ్లీ ఇదే చోట కోతకు గురై గండి పడేంతవరకూ వచ్చింది. అప్రమత్తమైన అధికారులు తాత్కాలిక పనులు చేపట్టినా వరదల సమయంలో ప్రమాదకరంగా మారుతోంది. ఈ గట్టుకు గండి పడితే సంతకవిటి మండలంలోని 14 గ్రామాలు నీట మునుగుతాయి.

పంటలకు భారీ నష్టం

నాగావళి నదికి వరదలు వచ్చాయంటే రేగిడి మండలంలోని రైతులు నష్టాలను మూటకట్టుకోవాల్సిందే. పుర్లి నుంచి ఖండ్యాం వరకూ 5 కి.మీ.మేర ఎటువంటి రక్షణ గట్లు లేవు. పంట పొలాలతో సమానంగా నది ఉంటుంది. వరద ఉద్ధృతి పెరిగితే పంటలన్నీ నదమ్మ తల్లి తనలో కలిపేసుకుంటుంది. 2010 నుంచి ఈ రైతులు ఏటా నది వల్ల నష్టపోతూనే ఉన్నారు.



ఖండ్యాం వైపు ఇలా

కోతను గుర్తించాం

నాగావళి నదికి వరదలు వస్తే ఎక్కడెక్కడ నది గట్లు కోతకు గురవుతున్నాయో పరిశీలించాం. నదిలోని వరదనీరు ఎక్కడెక్కడ బయటకు వస్తుందో గుర్తించాం. నదికి గ్రోయిన్స్ నిర్మిస్తే తప్ప తీరం కోతను అడ్డుకోలేం. కేఆర్‌పురం వద్ద కోతకు గురైన నది గట్టుకు శాశ్వత పనులు చేపట్టేందుకు, ఇతర చోట్ల గ్రోయిన్సు నిర్మించేందుకు పనుల ప్రతిపాదనలు తయారు చేసి మంజూరుకు ప్రభుత్వానికి పంపించనున్నాం.

–ప్రదీప్, జలవనరులశాఖ ఈఈ

విద్యార్థిని అనుమానాస్పద మృతి

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండలం పెద్దలోగిడి గ్రామ సమీపంలోని మామిడి తోటలో అగదల పార్వతి(18) అనే విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందింది. చెట్టుకు వేలాడుతున్న ఆమె మృతదేహాన్ని స్థానికులు మంగళవారం సాయంత్రం గుర్తించి పోలీసులు తెలియజేశారు. పోలీసులు, స్థానికులు తెలియజేసిన వివరాల మేరక.. పెద్దలోగిడి గ్రామానికి చెందిన తాతయ్య, చిన్నమ్మల కుమార్తె పార్వతి పెద్దలోగిడి నుంచి లాబర గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి కుడివైపున ఉన్న మామిడితోటని చెట్టుకు ఉరివేసుకొని కనిపించింది. స్థానికులు తల్లిదండ్రులకు విషయం తెలియజేయడంతో వారు సంఘటనాస్థలానికి చేరుకొని బోరున విలపించారు. పోలీసులు మృతదేహాన్ని దింపి పోస్టుమార్టంకు తరలించారు. ఆమె నాలుగు రోజుల క్రితమే మృతి చెంది ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. పార్వతి ప్రస్తుతం టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతుంది. ప్రతి రోజూ కళాశాలకు వెళ్లి వస్తుండేదని, గత బుధవారం పొలం పనికి వెళ్లిన తాతయ్యకు భోజనం అందించి, కళాశాలకు వెళ్లాతనని చెప్పి తిరిగి రాలేదని తండ్రి వాపోయాడు. సమీప బంధువులు, స్నేహితుల వద్ద వెతికనప్పటికీ కనిపించలేదని, తన వద్ద ఉన్న చరవాణి ఉన్నప్పటికీ పనిచేయకపోవడంతో ఆచూకీని కనిపెట్టలేకపోయామని తెలిపారు. చివరకు ఇలా శవమై కనిపించదని ఆయన రోదించారు.

మృతిపై అనుమానాలు: పార్వతికి ఇంటి వద్దగాని, గ్రామంలోగాని ఎటువంటి వివాదాలు, ఇబ్బందులు లేవని బంధువులు తెలిపారు. బుధవారం పెద్దలోగిడి గ్రామ సమీపంలోని టేకు తోట వద్ద పార్వతిని నలుగురు వ్యక్తులు దాడి చేస్తుండగా గ్రామానికి చెందిన ఓ మహిళ చూసిందని, వెంటనే వారిని నిలువరించి, ఎందుకు కొడుతున్నారని ప్రశ్నించగా తమ సెల్ ఫోన్ తీసిందని చెప్పడంతో కొట్టవద్దని చెప్పి, వారి వద్ద నుంచి విడిపించిందని గ్రామానికి చెందిన మరో మహిళ తెలిపింది. ఆ విషయాన్ని గత శుక్రవారం పార్వతి తల్లి చిన్నమ్మకి ఆ మహిళ తెలిపిందని స్థానికులు చెప్పారు. ఆ సమయంలో ఆ విషయాన్ని తాము ఆరా తీయలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటన స్థలం వద్ద పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గంగువాడకు చెందిన ఒక వ్యక్తితోపాటు మరో ముగ్గురు దాడి చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. పాతపట్నం పోలీస్ స్టేషన్ హెచ్.సి. రామకృష్ణ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.



రోదిస్తున్న తల్లిదండ్రులు

తుపాకీ పేలి మరణించిన కేసులో ఒకరికి జైలుశిక్ష

శ్రీకాకుళం లీగల్ న్యూస్‌టుడే: తుపాకీ చెక్ చేస్తుండగా పేలి తోటి ఉద్యోగి మరణానికి కారణమైన కేసులో ముద్దాయి గోవింద్ సింగ్ మార్కమ్‌పై నేరం రుజువైంది. ఐదు సంత్సరాల జైలు శిక్ష విధిస్తూ మూడో అదనపు సెషన్స్ న్యాయమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన 66మంది శిక్షణ కానిస్టేబుళ్లు ఎన్నికల విధుల నిమిత్తం 2014 మే 3న శ్రీకాకుళం పట్టణం వచ్చారు. అందులో ధమతరి జిల్లా నగ్రి తాలుక సంకర గ్రామానికి చెందిన గోవింద్‌సింగ్ మార్కమ్, దినేశ్ ధృవ్ ఇద్దరూ వారిలో ఉన్నారు. మే 8వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తాము బసచేసిన గది వద్ద ముద్దాయి గోవింద్‌సింగ్ మార్కమ్ తనతోటి కానిస్టేబుల్ భరద్వాజ్ దేష్ లహరి తుపాకీ చెక్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలి ఎదురుగా ఉన్న దినేశ్ ధృవ్‌కు తగిలింది. తీవ్రంగా గాయపడిన అతణ్ని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యుడు ధ్రువీకరించారు. దిల్‌బంధన్ రాంభగత్ ఫిర్యాదు మేరకు అప్పటి ఒకటో పట్టణ ఎస్సై కె.భాస్కరరావు కేసు నమోదు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో ఈ మేరకు తీర్పునిచ్చారు.

దసరా ఉత్సవాలకు నేడు శుభరాట

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం ఇలవేల్పు శ్రీస్వేచ్ఛావతి అమ్మవారి దసరా ఉత్సవాలకు శుభారంభంగా బుధవారం ఉదయం ఏడున్నర గంటలకు శుభరాట వేసే కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్నారు. అన్నివర్గాల భక్తులు ఈవేడుకలో భాగస్వాములు కావాలని కోరారు.

ఇచ్ఛాపురం

నేడు ఆర్.బైరిపురంలో పశువైద్యశిబిరం

ఆర్. బైరిపురం (కవిటి) న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్.బైరిపురంలో ఉచిత పశువైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు ఎ.ఎం.సి.ఉపాధ్యక్షులు సీపాన వెంకటరమణ చెప్పారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కళాశాల అభివృద్ధికి రాజకీయ గ్రహణం

నిధులు మంజూరైనా ముందుకు కదలని పనులు



కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల

కవిటి, న్యూస్‌టుడే : కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి రాజకీయగ్రహణం పట్టుకుంది. ఫలితంగా రూ.కోటికి పైగా నిధులతో చేపట్టాల్సిన భవన నిర్మాణసముదాయ పనులు నిలిచిపోయాయి. కేవలం ఒకరిద్దరు నాయకుల రాజకీయ ఆధిపత్యపోరు వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుండటంపై అన్నివర్గాల వారిలోనూ అసంతృప్తి నెలకొంది. పనులు త్వరగా ప్రారంభించకుంటే నిధులు వెనక్కిమళ్లే ప్రమాదం పొంచివుండటంతో నిధులు మంజూరు విషయంలో కృషి చేసి సాధించిపెట్టిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులే దీని విషయంలో చొరవచూపాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రత్యేక గుర్తింపు కళాశాల సొంతం

కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు జిల్లాస్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. గత 17 ఏళ్లుగా కళాశాల ప్రగతిపథంలో పయనిస్తోంది. క్రమశిక్షణ, ఉత్తమఫలితాలు, విద్యాప్రమాణాలు, అధ్యాపకుల అంకితభావం విషయంలో జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో కమిషనర్ స్థాయిలో గుర్తింపు పొందింది. అసలు 1982లో కళాశాల ఆవిర్భావ దశలో ఆ రోజుల్లో అప్పటి సర్పంచి బెందాళం ప్రకాష్ నేతృత్వంలో పాదయాత్ర ద్వారా స్థానికులు ఊరూరా తిరిగి రూ.లక్ష సేకరించారు. కొంతమంది బంగారం సైతం విరాళంగా ఇచ్చి కార్పస్‌ఫండ్ చెల్లించి కళాశాలను మంజూరుచేయించుకున్నారు. ఇటీవలకాలంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధుల కృషితో కళాశాలకు శాశ్వత వసతి సమకూరేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులోభాగంగా ఎమ్మెల్యే డా. బెందాళం అశోక్ ప్రత్యేకంగా దృష్టిపెట్టి అప్పటి ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రగడ వెంకటరమణతో సమన్వయంతో వ్యవహరించి భవన నిర్మాణానికి రూ.1.04కోట్లు మంజూరుచేయించారు. దీంతో కొద్ది రోజుల్లో వసతి సమస్య సాధ్యమైనంత వరకు తీరిపోనుందని ఇదేస్థాయిలో మరో రెండుమూడుసార్లు నిధులు తెప్పించి భవన నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయవచ్చన్నది ఎమ్మెల్యే అశోక్ ఆలోచన. అయితే సరిగ్గా ఇక్కడే రాజకీయ ఆధిపత్యపోరు మొదలైంది. భవన నిర్మాణాల స్థలానికి సంబంధించి వివాదం తలెత్తింది. అధికారులు, స్థానిక ప్రతినిధులు చూపించిన స్థలంలో నిర్మాణం చేపడితే క్రీడా మైదానానికి ఇబ్బంది అని కొంతమంది స్థానిక యువకులు భావించి ఏకంగా నిధులే అవసరం లేదని, భవనాల నిర్మాణాన్ని అడ్డుకోవాలని సోమవారం ఎంపీడీవోకు గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేసేవరకు వ్యవహారం ముదిరింది. గతంలో స్థానిక ప్రతినిధులు, నాయకుల ఉదాసీనత, నిర్లక్ష్య ధోరణి వల్ల మండలకేంద్రంలో ఉండాల్సిన విద్యుత్తు ఉపకేంద్రం, ఆదర్శ పాఠశాల రాజపురంలో, కె.జి.బి.వి.పాఠశాల కొత్తపాలెనికి తరలిపోయాయి. చివరకు కొద్దిరోజుల క్రితం విద్యుత్తు ఉపకేంద్ర కార్యాలయం రాజపురం తరలిపోయింది. ఇప్పుడు భవననిర్మాణ విషయంలో అనవసర రాజకీయ ఆధిపత్య పోరు వల్ల మొదటికే మోసం వచ్చే ప్రమాదం కనిపిస్తోంది. దీనివల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు, అధ్యాపకులు ఆవేదన చెందుతున్నారు. త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూపించి ప్రశాంత వాతావరణంలో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అంతా కోరుతున్నారు.



వినియోగంలో లేని క్రీడా మైదానం

ఎక్కడ నిర్మించినా సంపూర్ణ మద్దతు



కళాశాల భవన నిర్మాణాల విషయంలో తాజాగా చోటుచేసుకున్న పరిణామాలు దురదృష్టకరం. ఈవిషయంలో గ్రామ పంచాయతీ ప్రథమ పౌరుడిగా, ఉషోదయ ప్రతినిధిగా, అధికార పార్టీ నాయకుడిగా అధికారులకు పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. ఇందుకు బుధవారం లేఖను ప్రిన్సిపాల్‌కు అందజేస్తా.

పి.శేఖర్, సర్పంచి, కవిటి

సమస్య జఠిలం కాకుండా పరిష్కరిస్తాం



కళాశాల భవన నిర్మాణస్థలానికి సంబంధించి కొద్దిరోజులుగా వివాదం జరుగుతుండటం బాధాకరం. అయితే ఎంతో సున్నితమైన ఈ అంశం పరిష్కారం విషయంలో అందరూ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకోవాలి. ఇందులో ఎవరిమాట చెల్లుబాటు అయిందనే దానికన్నా భవిష్యత్తులో ఇప్పుడు తీసుకునే నిర్ణయం ఎంత మేలుచేస్తుందనే విషయంలో పట్టువిడుపులతో వ్యవహరించాలి.

బి. రమేష్ – జడ్పీటీసీ సభ్యులు, కవిటి

విద్యార్థుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకోవాలి



కళాశాలలో భవనాల విషయంలో ప్రస్తుతం జరుగుతున్న తంతు ఎంత మాత్రం వాంఛనీయం కాదు. ప్రస్తుత పరిస్థితులలో నిధులు మంజూరుకావడమంటే ఆషామాషీ కాదు. ఏమాత్రం పంతాలకుపోయినా నిధులు వెనక్కిమళ్లాయంటే మళ్లీ మంజూరు కావాలంటే అంత సులువు కాదు. ముఖ్యంగా అభివృద్ధి విషయంలో అన్నివర్గాల వారు సహకరించాలి తప్ప, అభివృద్ధికి అడ్డుపడకూడదు.

జి. వరదానం – ప్రిన్సిపాల్, కవిటి

నవరత్నాలను ప్రజల్లోకి తీసుకువెళ్దాం

లొద్దపుట్టి (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: పార్టీ అధ్యక్షులు ప్రకటించిన నవరత్నాలను ప్రజలకు వివరించి, వారిలో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త రామారావు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ మందిరానికి సమీపంలో ఆ పార్టీ మండలకన్వీనర్ పిట్ట ఆనంద్ భవనంలో పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నవరత్నాలపై ప్రజలలో మంచి స్పందన వస్తోందని, అన్నివర్గాలకు దానిని చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని రామారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారంగి మోహనరావు, పి.ఆనంద్, రాంపత్ని చిట్టిబాబు, బి.మోహనరావు, టి.రామారావు, నీలాపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పర్యావరణానికి ముప్పు

కంచిలి, న్యూస్‌టుడే : ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో వినాయక విగ్రహాలు తయారుచేసి వాటిపై రసాయనాలతో కూడిన రంగులు వేయడంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని వీటి స్థానంలో మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను ఉపయోగించడం వలన మేలు జరుగుతుందని స్థానిక కృష్ణసాయి కళాశాల కరస్పాండెంట్ తమ్మినేని రామారావు తెలియజేశారు. మంగళవారం కళాశాల ఆవరణలో ఆయన ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన విద్యార్థులతో మట్టి వినాయకులను తయారుచేయించి వాటి ప్రాధాన్యం తెలియజేశారు. ఇళ్లలోను, గ్రామాల్లోను నిర్వహించే గణపతి ఉత్సవాల్లో విధిగా మట్టితో తయారుచేసే విగ్రహాల్ని ఉపయోగించేలా విద్యార్థులు గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో జరిగే అనర్థాలను వివరించారు. కళాశాల యాజమాన్య, సిబ్బంది డీన్ బమ్మిడి ప్రకాశరావు, ప్రిన్సిపాళ్లు జె.ప్రకాశ్, జి.జయశంకర్, శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.



తయారు చేసిన మట్టి వినాయకులను చూపుతున్న విద్యార్థులు

ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలు ఉపసంహరించాలి

సోంపేట, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలను వెంటనే ఉపసంహరించాలని, ప్రైవేటీకరణ కోసం చేపడుతున్న చర్యలు వీడకపోతే ఆందోళనను ఉద్ధృతం చేస్తామని యునైటెడ్ ఫోరంఆఫ్ బ్యాంక్ యూనియన్ ప్రతినిధులు హెచ్చరించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలోభాగంగా సోంపేట, కంచిలి, కవిటి, బారువలలో బ్యాంకులు సమ్మె చేసి సోంపేటలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. యూఎఫ్‌బీయూ కన్వీనర్ డి.జోగారావు ఆధ్వర్యంలో జరిగిన ఒక రోజు సమ్మెలో భాగంగా సోంపేట స్టేట్‌బ్యాంకు ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బ్యాంకు బోర్డు బ్యూరోని రద్దు చేయాలని, ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని, నిరర్థక ఆస్తులతో ఉన్న కార్పొరేట్ రంగానికి చెందిన వ్యక్తులపేర్లు బహిర్గతం చేయాలని, బ్యాంకు సర్వీసు ఛార్జీల పేరిట దోపిడీని నివారించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆయా మండలాల బ్యాంకు ఉద్యోగుల సంఘ ప్రతినిధులు వూనా సూర్యారావు, షణ్ముఖపాణిగ్రహి, జె.కె.మూర్తి, వై.రాము, ప్రేమ్‌కుమార్, రవికుమార్, ధర్మరాజు, సంతోష్, గంగాధర్‌పాత్రో, సుందరరావు, కృష్ణారావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



సోంపేటలో నిరసన తెలియజేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

బ్యాంకుల సమ్మెతో జనం అవస్థ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా జరిగే బ్యాంకుల సమ్మె వల్ల మంగళవారం ఇచ్ఛాపురంలో అన్నిబ్యాంకులు మూతబడ్డాయి. ఇచ్ఛాపురంలోని రెండు భారతీయ స్టేట్‌బ్యాంకులు, ఆంధ్రాబ్యాంకు, గ్రామీణవికాస్ బ్యాంకు, కరూర్ వైశ్యాబ్యాంక్, కెనరా బ్యాంకులన్నీ మూతబడ్డాయి. బ్యాంకుల ఎదుట సిబ్బంది నిరసన తెలిపారు. తమ 17 డిమాండ్లను కేంద్రప్రభుత్వం అంగీకరించాలని నినాదాలు చేశారు. బ్యాంకుల విలీనం తగదని, ప్రైవేటీకరణ వలన ప్రజలకే అధిక ఇబ్బంది అని, జీఎస్టీ పేరుతో సేవాపన్ను పెరగడం దారుణమని పేర్కొన్నారు. కేంద్రమంత్రివర్గం ఆమోదించిన బిల్లు పార్లమెంటులో ఆమోదమైతే బ్యాంకు డిపాజిట్‌దారులకు బీమా సౌకర్యం పోతుందని, క్రెడిట్ గ్యారంటీ ఉండదని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రజావ్యతిరేక నిర్ణయాలు, చర్యలు మానుకోవాలని సమ్మె చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం ఎస్బీఐ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సంఘం కార్యదర్శి ఎస్.రాజేష్, కె.జ్యోత్స్న, కె.రాజేష్, వై.జి.శంకర్, శ్రీధర్‌నాయక్, ఎం.పవన్, డి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కలుపు నివారణ చర్యలు చేపట్టాలి

బూరగాం(కంచిలి), న్యూస్‌టుడే : వరిలో కలుపు నివారణ, ఇతర యాజమాన్య పద్ధతులు సకాలంలో చేపట్టడం ద్వారానే అధిక దిగుబడులకు అవకాశాలు ఏర్పడతాయని మండల వ్యవసాయాధికారిణి పి.కిరణ్‌వాణి తెలియజేశారు. మంగళవారం ఆమె ఆధ్వర్యంలో బూరగాం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. వరిలో సక్రమించే తెగుళ్లను వివరిస్తూ కలుపు, ఇతర తెగుళ్ల నివారణకు అవసరమైన చర్యలను వివరించారు. ఏఈవో డి.శంకరరావు, ఎంపీఈవోలు లోహిత్, వల్లభరావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు సౌకర్యాలు

తిప్పనపుట్టుగ (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యార్థుల కోసం అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని, అందులోభాగంగానే అన్ని పాఠశాలలకు మధ్యాహ్నభోజనం తినేందుకు పళ్లాలను సరఫరా చేశారని ఎంపీపీ దక్కత డిల్లీరావు తెలిపారు. మంగళవారం నీలాపుపుట్టుగ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో 42మంది విద్యార్థులకు ఆయన భోజన పళ్లాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తం, జయరాంలతో పాటు గ్రామపెద్ద కామేష్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం

తెరపై సినిమాలు

★ ఇచ్ఛాపురం : ఎల్‌మార్క్స్ సినిమా (శ్రీమణికంఠ), జయ జానకి నాయక, పూర్ణ - ఆనందోబ్రహ్మ ★ సోంపేట : శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి, శివ - లై ★ కవిటి : మహలక్ష్మి - నేనే రాజు నేనే మంత్రి, అశోక్ - లై

-న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కనులపండువగా భరతమాత ఉత్సవం


పూజలందుకుంటున్న భరతమాత

సీహెచ్.కపాసుకుద్ది(కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే: భరతమాత ఆలయ వార్షికోత్సవాన్ని సీహెచ్. కపాసుకుద్దిలో గ్రామస్థులు కనులపండువగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, విలువలు, సంప్రదాయాలు వర్ధిల్లాలని పూజలు చేశారు. వేకువజామున భరతమాతకు సంప్రదాయపూజలు చేపట్టి ప్రత్యేక అలంకరించి నైవేద్యం, బోగాలు అర్పించారు. మహిళలంతా సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. అష్టోత్తర, సహస్రనామావళి, హోమాలు చేపట్టారు. అనంతరం మహిళలు పూర్ణకుంభాలతో ఊరేగారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రోజంతా భజన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభతో గ్రామంలో పండగ వాతావరణ నెలకొంది.

ఘనంగా శ్రీ భూలోకమాత ఆలయ వార్షికోత్సవం

పెద్దశ్రీరాంపురం(కంచిలి), న్యూస్‌టుడే : పెద్ద శ్రీరాంపురం కొలువై ఉన్న శ్రీ భూలోకమాత ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంగళవారం ఆలయం వద్ద సామూహిక కుంకుమార్చనలు, హోమం, ప్రత్యేక పూజలు, భజన, అన్నసమారాధన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ ధర్మకర్తలు మాదిన ప్రసాదరావు, వెంకటరావు దంపతులు దేవాలయంలో ఇతర దేవతా మూర్తుల నూతన విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రముఖులు ఎం.దేవదాసు, ఎం.ఆదినారాయణ తదితర గ్రామపెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


సామూహిక కుంకుమపూజల్లో పాల్గొన్న మహిళలు


భూలోకమాత ఆలయంలో పూజ

ముఖ్యమంత్రి నిర్ణయంపై ఆర్ఎంపీల హర్షం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: గ్రామీణ వైద్యులకు గుర్తింపును ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సర్వదా కృతజ్ఞులమై ఉంటామని ఇచ్ఛాపురం నియోజకవర్గ గ్రామీణ వైద్యులసంఘం హర్షం ప్రకటించారు. ఈమేరకు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాసరావు, ఎంపీ రాయపాటి సాంబశివరావు, ఎమ్మెల్సీ జనార్ధన్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజా సిద్ధార్ధ్, ప్రధాన కార్యదర్శి కె.గణపతి, ఉపాధ్యక్షులు సత్తారు రాజశేఖర్ విశేష కృషి చేశారన్నారు. ఇచ్ఛాపురం ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు జి.ప్రసాద్‌బాబు, కార్యదర్శి ఎం.చిరంజీవులు, సభ్యులు హర్షం తెలిపినవారిలో ఉన్నారు.

నేడు కళ్యాణి కళాశాల స్వాగత వేడుకలు

కవిటి, న్యూస్‌టుడే : కవిటి కళ్యాణి జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థుల స్వాగత వేడుకల కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్నట్లు యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వృక్షసంపద పరిరక్షించుకోవాలి

బెజ్జిపుట్టుగ (కవిటిగ్రామీణం) : వృక్షసంపద పరిరక్షించుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మాజీ జడ్పీటీసీ సభ్యుడు పి.కృష్ణారావు, సర్పంచి ఎం.కృష్ణారావు. వనమహోత్సవంలో భాగంగా బెజ్జిపుట్టుగలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ ప్రాణవాయువు అందిస్తున్న మొక్కల సంరక్షణలో ప్రతిఒక్కరూ బాధ్యత కనబరచాలన్నారు.

అరకబద్ర వసతిగృహంలో భోజన సదుపాయం

కొళిగాం(ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: బాహుదానదిలో వరదజలాల వల్ల అరకబద్ర నుంచి కొళిగాం జడ్పీ ఉన్నతపాఠశాలకు నిత్యం రాకపోకలు సాగించలేని ఏడుగురు విద్యార్థులకు కొళిగాం బీసీ వసతిగృహంలో వసతి, రాత్రి భోజనం ఏర్పాటుచేయిస్తామని ఎంపీపీ దక్కత డిల్లీరావు పేర్కొన్నారు. మంగళవారం కొళిగాం జడ్పీఉన్నతపాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా అరకబద్ర గ్రామానికి చెందిన కొందరు తమ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. ప్రస్తుతం వర్షాల జోరు వల్ల నదిలో ఎక్కువ నీరు వస్తుండటంతో జరడా, పాత్రపురం నుంచి వచ్చే బస్సులలో ఇచ్ఛాపురం వరకు వచ్చి, అక్కడినుంచి కొళిగాంకు మరో బస్సు లేదా ఆటోలలో రావల్సి వస్తోందన్నారు. సాయంత్రం ఇంటికి చేరడం ఇబ్బందవుతోందని, ఇక్కడే వసతి సమకూర్చాలని కోరగా, ఎంపీపీ సానుకూలంగా స్పందించారు. విద్యార్థులందరికీ ప్రభుత్వం ఇచ్చిన భోజనపళ్లాలను అందించారు. జడ్పీటీసీ సభ్యులు అంబటి లింగరాజురెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ప్రకాష్‌చంద్రనాయక్, ఎఎంసీ అధ్యక్షులు సాడ సహదేవురెడ్డి, లోపింటి పద్మనాభం, దక్కత కామేశ్వరరావు పాల్గొన్నారు.

సోంపేటలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

సోంపేట, న్యూస్‌టుడే: వర్షాల నేపథ్యంలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడడంతో మంగళవారం సోంపేట పంచాయతీ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. పంచాయతీ ఈవో జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో సీతారాంపేట, పల్లివీధులు, బనిశెట్టివీధి, శ్రీశయనవీధి, పొందరవీధి ముత్యాలపేట ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించి మురుగుకాల్వలను శుభ్రపరిచారు. పారిశుద్ధ్యం మెరుగుపర్చే విషయంలో స్థానికులు సహకరించాలని ఈవో జ్యోతిరెడ్డి కోరారు.

ఎంఆర్ టీకాల లక్ష్యం సాధించండి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: అందరు పిల్లలకూ తట్టు రుబెల్లా (ఎం.ఆర్)టీకాలను అందించాలని, ప్రతీ బడిలోనూ, బయట పిల్లలకూ వీటిని వేయాలని, పిల్లల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని శ్రద్ధగా లక్ష్యాన్ని సాధించాలని ఎంఆర్ టీకాల కేంద్ర పరిశీలకులు డా.కిరణఅగ్రహారి పేర్కొన్నారు. మంగళవారం ఇచ్ఛాపురం వచ్చిన ఆమె మండపల్లి పంచాయతీ తోటూరు గ్రామంలో సత్యసాయి విద్యాలయంలో ఎం.ఆర్.టీకాలను వేస్తున్న తీరును పరిశీలించారు. ఈసందర్భంగా డా.నందిక శ్రీనివాసరెడ్డి, ఇతర సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. ముందస్తు సమాచారంతో పాఠశాల విద్యార్థులందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకుని, పూర్తిస్థాయి బృందంగా ఇచ్ఛాపురం రూరల్, అర్బన్ పిహెచ్‌సీ వైద్యసిబ్బంది లక్ష్యాలు సాధిస్తున్న తీరును అభినందించారు. ఇచ్ఛాపురంలో 24 వరకు పాఠశాలల్లో టీకాలు వేస్తామని, ఆపై అంగన్‌వాడీ కేంద్రాలలో కార్యక్రమాలను నిర్వహిస్తామని డా.శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమ పరిధిలో 16,500 లక్ష్యం కాగా 14,800 పూర్తయ్యిందని వివరించారు. అనంతరం బెల్లుపడ గ్రామ ప్రధానకూడలిని పరిశీలించి, అక్కడివారితో మాట్లాడారు. వైద్యసిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


తోటూరు సత్యసాయి విద్యాలయంలో ఎంఆర్ టీకాలపై సమీక్షిస్తున్న కేంద్ర పరిశీలకులు అగ్రహారి

రాజపురంలో పొలం పిలుస్తోంది

రాజపురం (కవిటి) న్యూస్‌టుడే : రాజపురంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ముదిరిన నారును వ్యవసాయ బహుళప్రయోజన విస్తరణాధికారులు బి.శ్రీకళ్యాణ్, జి.నవీన్‌లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరిన నారు నాట్లు వేసేటప్పుడు చదరపు మీటరుకు 44 మొనలు పెట్టాలని ఒక్కో మొనకు 7 నుంచి 8 మొక్కలు నాటాలని సూచించారు. 50 కిలోల డి.ఎ.పి., 30 కిలోల యూరియా, 20 కిలోల ఎం.ఒ.పి. దమ్ములో వేయాలని నారు చివర్లు తుంచి నాటాలని సూచించారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

కవిటి, న్యూస్‌టుడే : మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా మత్స్యశాఖ డి.డి. వి.వి.కృష్ణమూర్తితో స్థానిక ప్రతినిధులు మొరపెట్టుకున్నారు. ఈమేరకు మంగళవారం జిల్లాకేంద్రంలో వినతిపత్రం అందజేశారు. వేట నిషేధకాల భృతిని పూర్తిస్థాయిలో అందించాలని ఎస్.డి.పి. పథకాన్ని ప్రాతీయ మత్స్యకారులకు అనుగుణంగా ఇవ్వాలని కోరారు. మత్స్యకారుల ప్రతినిధులు జి.శ్రీనివాస్, బి.రుద్రయ్య, సి. హెచ్.గురుమూర్తి, గణపతి, కూర్మారావు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటుకుంటున్న యువత

(న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం)

ఒకవైపు భారత్‌తో యుద్ధానికి చైనా కాలుదువ్వుతున్న ఈ పరిస్థితుల్లో యువత దేశభక్తిని చాటుకోవడం ముఖ్యమని, ఆ దిశగా సాగుతున్న ఇచ్ఛాపురం యువత ఆదర్శంగా నిలుస్తున్నారు. ముఖ్యంగా దేశంపై భక్తిని, గౌరవాన్ని పెంచే మహనీయుల విగ్రహాలను నెలకొల్పడం ద్వారా ఈ ప్రక్రియకు తోడ్పడుతున్నారు. అమీన్‌సాహెబ్‌పేటలో యువత నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని నెలకొల్పడం అద్భుతమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లైంది. గ్రామస్థులు బొండాడ మహేష్, చిన్ని రవి సంయుక్తంగా విగ్రహాన్ని ఏర్పాటుచేయగా, దట్టి రవి, డొక్క నవీన్, సాలిన నితిన్, ఎం.సురేష్, వి.కల్యాణ్, డి.డిల్లీ, ఎం.వినోద్ సహకారం అందించారు. సాగరతీర గ్రామం డొంకూరులో మహాత్మగాంధీ, స్వామి వివేకానంద విగ్రహాలను నెలకొల్పారు. కేశుపురంలోనూ వివేకానందుడి జయంతిని వేడుకగా నిర్వహించి, యువత, విద్యార్థులలో దేశభక్తికి స్ఫూర్తి నింపుతున్నారు. పలు గ్రామాలలో డా.బి.ఆర్.అంబేడ్కర్, మదర్‌థెరీసా, డా.సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం విగ్రహాలను నెలకొల్పారు.


స్వామి వివేకానందుడి విగ్రహాన్ని నెలకొల్పిన తీరప్రాంత యువత

సామాజిక బాధ్యతతో కూడిన వైద్యానికి గుర్తింపు

సోంపేట, న్యూస్‌టుడే: వైద్య వృత్తి ఎంతో గొప్పదని, సామాజిక బాధ్యతతో కూడిన సేవలకు నిరంతరం గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ) పేర్కొన్నారు. మంగళవారం సోంపేట మహలక్ష్మి నర్సింగ్‌హోం రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్లుగా సంబంధిత నర్సింగ్‌హోమ్‌లో పనిచేసి గ్రామీణ వైద్యులుగా, ప్రభుత్వ వైద్యశాలల్లో పారామెడికల్ సిబ్బందిగా స్థిరపడిన వంద మందికి పైగా సిబ్బంది హాజరై వేడుకలు జరిపి వ్యవస్థాపకులైన మిత్రులు డాక్టర్ వై.కృష్ణమూర్తి, ప్రధాన శివాజీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు బెందాళం ప్రకాష్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని వైద్యులను అభినందించారు.


కేక్‌ని కట్ చేస్తున్న వైద్యులు కృష్ణమూర్తి, శివాజీ, మాజీ ఎమ్మెల్యే లల్లూ

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

రాజపురం (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని వక్తలు పేర్కొన్నారు. రాజపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులు బి.జయరాం, బి.శ్రీనివాస్, జె.శంకరరావు, ప్రధాన్, ధర్మసాహు, భాస్కరరావులను మంగళవారం గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయబృందం ఘనంగా సత్కరించారు. విద్యాభివృద్ధికి వారు చేసిన కృషిని కొనియాడారు. దుశ్శాలువలు కప్పి జ్ఞాపికలు అందజేశారు.

మాణిక్యపురం (కవిటి) న్యూస్‌టుడే : మాణిక్యపురం జడ్పీ ఉన్నతపాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అనీల్‌కుమార్, కె.కృష్ణారావు, దుర్గాప్రసాద్ త్రిపాటి, డి.రవికుమార్, డి.సుజాత, ఉర్మీళకుమారి రతోలను మంగళవారం సన్మానించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పద్మలత మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శి వంటివారన్నారు.


కవిటిలో ఉపాధ్యాయుల సన్మానం


రాజపురంలో ఉపాధ్యాయులకు సత్కారం

CLASSIFIEDS

REAL ESTATE

PLOT FOR SALE

శ్రీకాకుళం – వైజాగ్ రోడ్డు పైడిభీమవరం హైవే విష్ణుశ్రీ టౌన్‌షిప్ 50 ఎ॥ల్లో L.P. Delp.తో 150 బిట్స్ కలవు. రేటు: 4000/- మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. ✆ 9963778171.

JOBS

Urgent Requirement Freelance Recruiter/ PRO, Councillor (M/F) Freshers/ Exp. Sal: Negotiable Ph: 0891-6663311, 90022 95995.

Earn While Learn P/F in free times and earn upto Rs.10K plus good incentives based on performance eligiblity criteria B.Tech/ Inter (MPC)/ Diploma Lt., is good opportunity for students contact: 9701610071, 7013959231.

MBBS డాక్టర్ కావలెను. శ్రీకాకుళం జిల్లాలో మిషనరీ హాస్పిటల్‌లో పని చేయుటకు డాక్టర్ అర్జెంటుగా కావలెను. సం॥ 9440370558.

BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారయ్యేవి కొంటాం, అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 97039 43094.

1 Gram Gold Jewellery Wholesale ఫ్యాన్సీ వ్యాపారస్తులకు శుభవార్త గ్యారంటీడ్ CZ(AD) Jewellery with Advanced Micro Gold Plated ఐటమ్స్‌కు ఇండియాలోనే అందరికంటే క్వాలిటితో అతి తక్కువ ధరకు సప్లై చేయబడును. మీకు కావలసిన Designer Itemsను ఆర్డరుపై తయారు చేసి ఇవ్వబడును. Subhadra Designers, MVP Colony, VSKP-17. ✆ 8374541886 / 9177745425.

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

HEALTH CARE

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PROFESSIONAL SERVICES

ASTROLOGY

పాండురంగ జ్యోతిష్యులు, యమ్.తుకారాం శాస్త్రిగారు. స్త్రీ, పురుష గుప్త సమస్యలు, దాంపత్య, ఉద్యోగ, వివాహ, ఎటువంటి సమస్యకైనా ఫోన్ ద్వారా పరిష్కారం. ముంబై. 08828348324.

REAL ESTATE

ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాలు, పొలాలు స్థిరాస్థులు వెంటనే కొనబడును & లేదా వాటిపై వెంటనే లోన్స్ ఇవ్వబడును. బ్యాంకులోవున్నా కొనబడును/ ఇవ్వబడును. నో బ్రోకర్స్ ✆ 7730908353.

PLOT FOR SALE

VUDA LP No 69/2017 Plots For Sale at Kothavalasa Near Gold Star Junction with all Facilities Located Near by Cell: 8500940613.

స్థిరాస్థి సిద్ధిరస్తు... వైజాగ్ to విజయనగరం గేటెడ్ కమ్యూనిటీ with L.P. నెం./ బ్యాంక్ లోన్ ఇండ్ల స్థలములు LIG, MIG, HIG & విల్లాస్. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఈ వారం మాత్రమే. ✆ 8978445498.

శ్రీకాకుళం ఎచ్చెర్ల కేశవరెడ్డి స్కూల్‌ని ఆనుకొని ఉడా అప్రూవల్ ఇండ్ల స్థలములు అన్ని సదుపాయాలతో & బ్యాంక్ లోన్ సదుపాయాలతో అమ్మకం. 9553752943, 8374373299.

JOBS

అర్జంటుగా కావలెను: పవర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు B.Tech & dip, ITI (ఆల్‌బ్రాంచెస్), సేఫ్టీ, B.Sc, కెమిస్ట్రీ, ప్రొడక్షన్. జీ:- 10-40 వేలు. ✆ 90599 51150, 79935 03039.

ఉద్యోగ మేళ VZM, SKLM లో ఉద్యోగాలు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు- 8 వేలు. తరువాత 20 వేలు- 25 వేలు+ బైక్. 9010420209.

విజయవాడలో ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు గార్డ్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ ఆఫీసర్స్, Ex. సర్వీస్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 83743 79642, 88868 26666.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్‌చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్టు కావలెను. జీ: 13,000 + OT + రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

బ్రాండెడ్ మొబైల్స్‌ను మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఇంటర్, 30 సం॥ల లోపు వయస్సు. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥: 8919665506 శ్రీకాకుళం.

MGR అపార్ట్‌మెంట్ రణస్థలం నందు ఉండి పనిచేయుటకు ఏ బాదరబందీ లేని మహిళా వర్కర్ కావలెను. భోజనం వసతి సౌకర్యం కలదు. ఆకర్షణీయమైన జీతం కలదు. 7702044449, 9100088889.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

AP ఇండస్ట్రియల్ జిల్లాలవారీగా ఉద్యోగాలు బి.టెక్ (ME, EEE) డిప్లొమా ఐటిఐ ఆల్ 10th, ఇంటర్, డిగ్రీ. వ: 30 లోపు, జీ: 10 to 15 వేలు, రూ+ భో. సౌకర్యం. అర్హతకల్గినవారు మీ పూర్తి అడ్రస్‌ను SMS మాత్రమే చేయగలరు. ✆ 98483 48684.

కొత్తగా ప్రారంభించిన కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, టీమ్ లీడర్స్, సూపర్‌వైజర్స్, ఆపరేటర్స్ కావలెను. జీతం:16,000, OT కలదు. బోనస్ 2000, రూం+ భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

ధర్మాన మోటార్స్ Ape షోరూం VZM Dt, SKLM Dtలో పనిచేయుటకు సర్వీస్ మేనేజర్స్/ వర్క్ మేనేజర్స్-3 Posts. జీతం 10 వేలు to 12 వేలు. Q: DAE/DME. Ex. 3 Yrs (Automobiles) Cont: 9912318230.

PR గ్రూప్‌కి 9th, 10th, ఇంటర్ చదివిన 25 సం॥లోపు యువకులు, సూ॥వైజర్స్, మేనేజర్స్‌గా కావలెను. జీ॥ ట్రైనింగ్‌లో 9 వేలు, భోజనం + రూం ఫ్రీ. ప॥గో॥జిల్లా సంప్ర॥ 96428 56051.

10th, ఇంటర్ (P/F) కలిగిన (APEX) REGD Co.లో జాబ్స్ కలవు. వ: 28 సం॥లలోపు, వేతనం 8,500-15000/- ఫీజ్‌లేదు. రూమ్ ఫ్రీ ✆ 94913 22238.

SECURITY GUARDS

వైజాగ్‌సిటీ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కంపెనీలు & షాపింగ్‌మాల్స్ నందు పనికొరకు "సెక్యూరిటిగార్డ్సు" 10th పాస్. జీతం: 12000, 20000 రూము భోజనం కలదు. Ph: 7095309700.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



కొత్రవీధిలో వర్షపునీరు



నీటితో నిండిపోయిన తరగతి గది

ముంచెత్తిన వర్షం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి పట్టణంలో మంగళవారం కురిసన భారీవర్షం పలు ప్రాంతాలను ముంచెత్తింది. పాత జాతీయ రహదారిపై హీరో షోరూం, భవానీనగర్ వద్ద నీరు నిలిచిపోవడంతో పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. భైరివీధిలోకి బురదనీరు ప్రవేశించడంతో స్థానికులు అవస్థలు పడ్డారు. శ్రీనివాసనగర్, మండాపొలం కాలనీ, ఎన్టీఆర్ నగర్‌లోని పలు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. మండలంలోని బొప్పాయిపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో నీరు నిలిచిపోవడంతోపాటు తరగతి గదిలోకి వెళ్లిపోవడంతో విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోయారు.

యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం

కలెక్టర్ ధనంజయరెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ ధనంజయరెడ్డి



నృత్యాలు చేస్తున్న బాలికలు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే. యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యపడుతుందని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పేర్కొన్నారు. సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం నిర్వహించిన క్లస్టరుస్థాయి క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే యోగా సాధన చేయడం ద్వారా మానసికంగా బలోపేతమవుతారని, తద్వారా లక్ష్యాలకు చేరుకుంటారన్నారు. నవోదయ విద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన క్రీడాపోటీల్లోని విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకుముందు విద్యాలయంలో ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయం వృత్తాంతాన్ని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రంగారావు, డీఈవో ప్రభాకరరావు, డీఎంహెచ్‌వో తిరుపతిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

24న ప్రైవేటు విద్యాసంస్థల బంద్



మాట్లాడుతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై విద్యార్థి సంఘాలు చేస్తున్న దౌర్జన్యాలకు నిరసనగా ఈనెల 24న బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు పాఠశాలలో జరిగే దుర్ఘటనలకు యాజమాన్యాలను బాధ్యులను చేస్తూ దాడులకు పాల్పడటం అన్యాయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో సంఘటనలు జరుగుతున్నా పట్టించుకోని విద్యార్థి సంఘాలు, ప్రైవేటు పాఠశాలల్లో జరిగే చిన్నచిన్న అంశాలను సైతం పెద్దవి చేస్తూ అనవసర దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 24న నగరంలో ర్యాలీ నిర్వహించి కలెక్టర్, ఎస్పీలను కలిసి వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.వెంకటరావు, కార్యదర్శి పి.శ్రీకాంత్, ఎన్.వి.రమణమూర్తి, ఆర్.అప్పారావు,. సిహెచ్.రాము తదితరులు పాల్గొన్నారు.

శోభాయమానంగా శ్రీకృష్ణ ఊరేగింపు



బూర్జ గ్రామంలో శ్రీకృష్ణ ప్రతిమను ఊరేగిస్తున్న దృశ్యం



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

బూర్జ, న్యూస్‌టుడే: బూర్జలోని కోమటివీధిలో ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో ఈ నెల 14వ తేదీన ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ ప్రతిమను మంగళవారం గ్రామ వీధుల్లో శోభాయమానంగా ఊరేగించారు. ఊరేగింపు కార్యక్రమం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఊరేగింపు కార్యక్రమం కొనసాగింది. ఇందులో భాగంగా త్రైత సిద్ధాంత భక్తులతో భగవద్గీత పారాయణంతోపాటు చిన్నారులతో కోలాట ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు చెందిన ప్రబోధసేవాసమితి భక్తులతో పాటు జిల్లాలోని బొద్దాం, కంచరాం, కొరసవాడ, తొత్తరాం గ్రామాల భక్తులు పాల్గొన్నట్లు బూర్జ ప్రబోధ సేవాసమితి ప్రతినిధులు తెలిపారు.

నిరంతర విద్యుత్తు సరఫరాకు చర్యలు తీసుకోండి



ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈపీడీసీఎల్ సీఎండీ నాయక్

రణస్థలం, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు తగ్గించాలని ఈపీడీసీఎల్ సీఎండీ ముదావత్ నాయక్ అన్నారు. మంగళవారం రణస్థలం విద్యుత్ ఉప కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడి సిబ్బందితో మాట్లాడారు. 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేసేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తరుచూ అవాంతరాలు కలుగుతున్న ఎర్రవరం ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రం వద్ద ఎందుకు అవాంతరాలు కలుగుతున్నాయని ప్రశ్నించారు. ఇక్కడ కొబ్బరి చెట్లు, సరుగుడు, నీలగిరి, టేకు చెట్లు ఉండడం వల్ల ఆటంకం కలుగుతుందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఏబీ స్విచ్‌లు, కండక్టర్లు మరమ్మతుకు గురయ్యాయని సీఎండీకి స్థానికులు తెలియజేశారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఆయనతో పాటు డీఈ రామకృష్ణ, ఏడీఈ మధుకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

నగదు రహిత విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన

గురుద్వారా,(విశాఖపట్నం) న్యూస్‌టుడే : విద్యుత్ బిల్లులను చెల్లించేందుకు ఏపీఈపీడీసీఎల్ బిల్లింగ్ వ్యవస్థతో అనుసంధానమైన బీహెచ్ఐఎం - యూపీఐ, భారత్‌క్యూఆర్ యాప్‌లకు విస్తృత ప్రచారం కల్పించాలని సంస్థ సిబ్బందికి సీఎండీ ఎంఎం నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం గురుద్వారా దరి కార్పొరేట్ కార్యాలయంలో ఏటీసీ భవనంలో సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి ఈఆర్వో, రెవెన్యూ, క్యాషియర్లకు ఇచ్చిన శిక్షణలో సీఎండీ మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. సులభతరంగా, సమయం వృథా కాకుండా విద్యుత్ బిల్లులను చెల్లించే విధానాల్ని వినియోగదారులకు తెలియజేయాలన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు చెల్లింపులు వంద శాతం నగదు రహితంగా జరగాలనే ఉద్దేశంతో ఈ యాప్‌లను ప్రారంభించామన్నారు. వీటిని వినియోగదారులు వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్ని ఏవో, ఏఏవో, జేఏవో కిందిస్థాయి సిబ్బంది వరకు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ యాప్‌లను వినియోగించుకునే విధానాలపై సందేహాలున్న వినియోగదారులు సంస్థ కాల్‌సెంటర్ నెంబర్ 1912కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. డైరెక్టర్లు టీవీఎస్ చంద్రశేఖర్, సీజీఎం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు ఉచిత శిక్షణ

- సెట్‌శ్రీ సీఈవో ప్రసాదరావు



మాట్లాడుతున్న బి.వి.ప్రసాదరావు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే : ఈ ఏడాది అక్టోబర్ 6 నుంచి 17వ తేదీ వరకు విజయనగరంలోని రాజీవ్ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే జిల్లాకు చెందిన అభ్యర్థులకు సెట్‌శ్రీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు సెట్‌శ్రీ సీఈవో బి.వి.ప్రసాదరావు అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. ఆర్మీ హెడ్‌క్వాటర్స్ రిక్రూటింగ్ జోన్ చెన్నై ఆధ్వర్యంలో ఈ రిక్రూట్‌మెంట్ జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా పాలకొండ డివిజన్ పరిధిలోని నిరుద్యోగ యువతను ఎంపిక చేసేందుకు ఈనెల 30న ఉదయం 9 గంటలకు ఎంపిక కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. శ్రీకాకుళం డివిజన్‌లోని మండలాలు, నగరపాలక సంస్థ, మున్సిపాల్టీ పరిధిలోని అభ్యర్థులకు ఈనెల 31న కోడిరామ్మూర్తి స్టేడియంలో ఎంపిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెక్కలి డివిజన్ పరిధిలోని అభ్యర్థులకు సెప్టెంబర్ 1న కాశీబుగ్గ పోలీసు ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఎంపికకు హాజరయ్యే అభ్యర్థులు విద్యార్హత, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్‌తో పాటు ఒకజత జిరాక్సులు, రెండు పాసుపోర్టు సైజు ఫొటోలు తీసుకురావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలరోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మిగతా వివరాలకు కార్యాలయం నెంబరు 08942 240601 సంప్రదించాలని కోరారు.

29న టెక్కలిలో డివిజన్ స్థాయి యువజనోత్సవాలు

జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో భాగంగా ఈనెల 29న ఉదయం 9 గంటలకు టెక్కలి ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రాంగణంలో డివిజన్ స్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రసాదరావు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సు గల యువతీ, యువకులు అర్హులన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా, రాష్ట్ర స్థాయిలకు ఎంపిక చేస్తామన్నారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబరు 08942 240601 సంప్రదించాలని కోరారు. సమావేశంలో కార్యాలయ సిబ్బంది రమణమూర్తి తదితరులు ఉన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ బ్యాంకు ఉద్యోగులు, అధికారులు చేపట్టిన దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం నిర్వహించిన ఒకరోజు సమ్మె విజయవంతం అయ్యింది. జిల్లావ్యాప్తంగా డీసీసీబీ, గ్రామీణ వికాస్‌బ్యాంక్, వంటి ప్రైవేటు బ్యాంకులు మినహా మిగతా జాతీయ బ్యాంకుల ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె ద్వారా రూ.200 కోట్లు మేర ఆర్థిక లావాదేవీలు నిలిచినట్లు సమాచారం. బ్యాంకుల నిర్వీర్యాన్ని, విలీనాలను విరమించుకోవాలని సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు నినాదాలు చేశారు. అనంతరం జీటీరోడ్డులోని ఎస్‌బీఐ ప్రధాన శాఖ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బ్యాంకు సంఘాల సమాఖ్య(యూఎఫ్‌బీయూ) జిల్లా కన్వీనర్ కేసీహెచ్ వెంకటరమణ మాట్లాడుతూ బ్యాంకుల విలీనాలను తక్షణమే విరమించుకోవాలన్నారు. మొండిబకాయిలను రాబట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించుకోవాలని, ప్రజలపై అదనపు ఛార్జీలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల సంఘ నాయకులు ఎం.శ్రీనివాసరావు, పి.వి.ఎస్.రామారావు, బి.శ్రీనివాసులు, పి.రాజేష్‌బాబు, వి.ఎస్.ఆర్.సౌమ్య, గణపతిరావు, సూర్యనారాయణ, చంద్రశేఖర్, ప్రసాద్, గిరిప్రసాద్, వేణుగోపాల్, చంద్రమౌళి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వరుసగా... వలసగా...



శ్రీకాకుళం జిల్లా పలాస రైల్వేస్టేషన్ మంగళవారం రోడ్డుపై వరుసగా వెళ్తున్నవీరంతా మధ్యప్రదేశ్ రాష్ట్రం దమ్ము జిల్లా బిషియా గ్రామానికి చెందినవారు. వజ్రపుకొత్తూరు మండలంలోని నువ్వలరేవు వద్ద జరుగుతున్న వంతెన నిర్మాణపనుల కోసం మూడు రోజుల క్రితం వచ్చారు. అయితే ఒప్పందం ప్రకారం కూలీ, పని ప్రదేశంలో వసతిసౌకర్యం లేకపోవడంతో తిరిగి మధ్యప్రదేశ్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అందులోభాగంగా పలాస రైల్వేస్టేషన్‌కు 22 కుటుంబాలు మూటలు నెత్తినపెట్టుకొని, పిల్లలు, మహిళలతో పాటు వరుసగా వెళ్తుండగా 'న్యూస్‌టుడే' కెమెరా కంటపడిన దృశ్యాలివి.

-కాశీబుగ్గ, న్యూస్‌టుడే

దంతపురి.. పర్యాటక సిరి

స్వదేశీ దర్శన్ పథకంలో చోటు

(దంతపురి)సరుబుజ్జిలి, న్యూస్‌టుడే

'బుద్ధంశరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి..సంఘం శరణంగచ్ఛామి' అన్న బుద్ధుని ప్రభోదాలు విశ్వవ్యాప్తంగా ఖ్యాతి నార్జించాయి. నేడు బౌద్ధ ఆనవాళ్లు గల ప్రదేశాలు ఎన్నో చోట్ల ఉన్నప్పటికీ శ్రీకాకుళం జిల్లాలో ఆమదాలవలస నియోజకవర్గంలో సరుబుజ్జిలి మండలంలోని రొట్టవలస గ్రామానికి సమీపంలోని దంతవరపుకోట(దంతపురి) ప్రపంచంలోనే అతిపురాతన బౌద్ధఅవశేషాలు గల బౌద్ధ క్షేత్రం కావడం గమనార్హం. బౌద్ధ క్షేత్ర వలయంలో కేంద్ర ప్రభుత్వం దంతపురికి చోటు కల్పించడం శుభ పరిణామం. గతంలో రాష్ట్ర పర్యాటక శాఖ ఇతర ప్రాంతాల్లో ఉన్న క్షేత్రాలకు నిధులు కేటాయిస్తూ దంతపురి క్షేత్రానికి మాత్రం నిధులు కేటాయించకపోవడం కారణం అధికారులు నిర్లక్ష్యమనే చెప్పుకోవాలి. దంతపురిలో పలుదేవతల రాతి విగ్రహాలు ఉన్నాయి. సగం వరకు విరిగి ఉన్న విగ్రహాలు చాముండిదని చెబుతుంటారు. కంఠాభరణం, దండాభరణం, కపాలాలతో కన్పిస్తున్న ఇలాంటి రాతి విగ్రహం రాష్ట్రంలో మరెక్కడా లేదని పురావస్తుశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి రాతి విగ్రహాలను చిన్నపాలెం గ్రామానికి సమీపంలో ఎత్తైన ప్రదేశంలో ఆలయం నిర్మించి అందులో ఉంచారు. ఏటా సంక్రాంతి పండగ రోజుల్లో నాలుగు రోజులు పాటు ఇక్కడ ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. మరి స్వదేశీదర్శన్ పథకంలో కేటాయించిన నిధులు ఏమేరకు దంతపురికి కేటాయిస్తారో మరి వేచి చూడాల్సి ఉంది.



తవ్వకాల్లో బయటపడిన రాజుల కాలం నాటి రాతి విగ్రహం



దంతపురిలోని 11.5 అడుగల ఏకశిలా బుద్ధుడు విగ్రహం



పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి: ప్రపంచంలోనే అతి పురాతన బౌద్ధ అవశేషాలు గల ప్రాంతంగా దంతపురి చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని ఆర్జించిన దంతపురిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసినప్పుడే ఆశించిన ఫలితాలు ఉంటాయి. ఇప్పటికైనా దంతపురి పట్ల పాలకులు చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- మందపల్లి రామకృష్ణారావు, యంగ్ ఇండియా డైరక్టర్.



పర్యాటకశాఖ చొరవ చూపాలి: దంతపురి చారిత్రక పాధాన్యతను బట్టి దంతపురిని విస్తృత స్థాయిలో అభివృద్ధి పరచాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం దంతపురి అభివృద్ధికి చూపిన చొరవ అభినందనీయం. ఈ నేపథ్యంలో జిల్లా పర్యాటకశాఖ, మరింతంగా చొరవ చూపాల్సిన అవసరం ఉంది. దంతపురిని పూర్తిస్థాయిలో అభివృద్ధిచేస్తే అది జిల్లా ప్రగతికి, పర్యాటక అభివృద్ధికి ఎంతో దోహద పడుతుంది.

- బృందా శ్రీనివాస్, కృష్ణమ్ వందే జగద్గురుమ్, వ్యవస్థాపకులు

నాగావళి వచ్చే.. షట్టర్లు తలవంచే




ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నాగావళి నదిలో వరద ప్రవాహం పెరిగింది. మంగళవారం నదిలో పదివేల క్యూసెక్కులకు పైగా వరద నీరు వస్తుంది. ప్రవాహం పెరగడంతో నారాయణపురం ఆనకట్టపై ఉన్న షట్టర్ల కిందకు పడిపోయాయి. ఆనకట్టపై నుంచి ప్రయాణాలు నిలిచిపోయాయి. నదికి వరద పెరిగే అవకాశం ఉందని , అప్రమత్తంగా ఉండాలని అధికారులు తీర గ్రామాల ప్రజలను హెచ్చరిస్తున్నారు.

–న్యూస్‌టుడే, సంతకవిటి

దశ తిప్పుతామని.. మడమ తిప్పేస్తున్నారు!

- నిధులున్నా పనులు చేయటం లేదు
- పట్టించుకోని కీలక ప్రజాప్రతినిధులు
- ప్రజల నుంచి పెరుగుతున్న విమర్శలు

జిల్లా అభివృద్ధి కోసం వివిధ పద్దుల కింద ప్రభుత్వం కోట్లు మంజూరు చేస్తున్నా వాటి పనులు మాత్రం ముందుకు సాగటం లేదు. నిధులున్నా పనులు పూర్తి చేయక పోవడంతో ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందకుండా పోతున్నాయి. అధికారుల అలసత్వం, కొంతమంది స్వార్థం కారణంగా పనులు పూర్తికావడం లేదు. అభివృద్ధికి అండగా నిలవాల్సిన ప్రజాప్రతినిధుల మాకేమిటి అన్న దోరణి వల్ల పనులు నత్తనడక సాగుతున్నాయి. అధికారులను గట్టిగా అడిగే ప్రజలు లేకపోవడంతో నిధులు మూలుగుతూ ఉండడమో, వెనక్క మళ్లడమో షరా మమూలుగా మారింది. అధికారులను గట్టిగా ప్రశ్నిస్తే పద్దులకు సాంకేతిక, పాలనా అనుమతులు రావాల్సి ఉందని తప్పించుకోవడం గమనార్హం.



పునాదుల దశలోనే..

టెక్కలి, న్యూస్‌టుడే

1. కంకర బందలో హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం 2. రూ.9.21 కోట్లు 3. 14/04/2016 4. ఇంకా పునాదుల స్థితికి చేరలేదు 5. హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణంకోసం కంకరబందలో స్థలం మంజూరు చేశారు. అది లోతట్టుగా ఉందని, నిర్మాణానికి సాధ్యంకాదని ఇంజినీరింగ్ అధికారులు చేతులెత్తేయడంతో పక్కనేఉన్న డీసీఎంఎస్ స్థలంలో గోతులు తవ్వారు. అయితే డీసీఎంఎస్ యాజమాన్యం అందుకు అంగీకరించకపోవడంతో మళ్లీ కంకరబందలోనే నిర్మాణాలు జరిపేందుకు సమాయత్తమయ్యారు. ఈక్రమంలో ఏడాదికిపైగా కాలయాపన జరిగింది. ఒక్కోఇంటికి రూ.40వేలు అదనపు వ్యయం అవుతోంది. జీప్లస్2 విధానంలో ఇళ్లు నిర్మించేందుకు ప్రణాళికలు మార్చారు. 6. హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణంలో కొంతమేర ఆలస్యం జరిగింది. వాతావరణం సహకరిస్తే త్వరితగతిన పనులు జరుపుతాం. నాణ్యతాప్రమాణాల్లో ఎటువంటి రాజీ లేకుండా నిర్మాణం జరిపిస్తాం.

- నాగేశ్వరరావు, డీఈఈ, గృహనిర్మాణశాఖ.



నీటిలో మునిగిఉన్న హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణాలు

కాలువల కోసం నిరీక్షణ

మందస, న్యూస్‌టుడే

1. ఉద్దానం ప్రాంతానికి దామోదర్‌సాగర్ జలాశయం 2. రూ.2కోట్లు 3. 2004లో 4. కాలువల నిర్మాణం నేటికీ పూర్తవ్వలేదు. 5. ఏడాదిలో మట్టికట్ట, రెండు మదుములు, పరుపు నిర్మాణాలు పూర్తి చేశారు. కొన్ని అడ్డంకులు సైతం ఉన్నతాధికారులు తొలగించినా పనులు ముందుకు సాగలేదు. ఇంకా కుడి కాలువతో పాటు పరుపు దిగువ భాగం పనులు అసంపూర్తిగా ఉన్నాయి. 6. గుత్తేదారుని అంగీకారాన్ని రద్దుపరచి కొత్తగా టెండర్లు పిలుస్తాం.

-జలవనరులశాఖ (నిర్మాణ విభాగం) డీఈఈ కనకారావు



అసంపూర్తిగా దామోదర్‌సాగర్ కాలువ

నిర్లక్ష్యంతో నిధులు పెరిగాయి..



టెండర్లకు ఎవరూ రాక జలాశయంగా మారని జంతిబంద

1. ఉద్దానం ప్రాంతానికి సాగు, తాగు నీటిని అందించే జంతిబంద జలాశయం 2. రూ.1.70కోట్లు 3. 2015 4. ప్రారంభం కాలేదు. 5. నాలుగుసార్లు టెండర్లు పిలిచారు. గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో నిధులు వెనక్కి మళ్లాయి. దీన్నే జలాశయంగా అభివృద్ధి చేస్తామని నేతలు ఎన్నికల్లో హామీలు గుప్పిస్తూనే వస్తున్నారు. 6. ప్రస్తుతం కొత్తగా రూ.1.70 కోట్లు అంచనా విలువతో ప్రతిపాదనలు పంపించాం.

- జలవనరులశాఖ డీఈఈ రంగనాయకులు

మందస, న్యూస్‌టుడే



గెడ్డకుమ్మరివీధిలో సిద్ధమైనా ప్రారంభించని సామూహిక మరుగుదొడ్లు

సిద్ధమైనా...ప్రారంభమేదీ?

1. పాలకొండలో సామూహిక మరుగుదొడ్లు 2.. రూ.31.36 లక్షలు 3. 2016 ఏప్రిల్ 4. మూడు నిర్మాణాలు పూర్తయ్యాయి. శీమలవీధి, గెడ్డకుమ్మరివీధి, రెల్లివీధుల్లో నిర్మాణాలు పూర్తయ్యాయి. కానీ ప్రారంభించలేదు. రావాడ వీధిలో నిర్మాణం అర్ధాంతరంగా ఉంది. 5. అధికారులు నిర్లక్ష్యం కారణంగా బిల్లులుసకాలంలో చెల్లింపులుకాకపోవడంతో గుత్తేదారు పనులుపూర్తిచేయలేదు. 6. సెప్టెంబరు 15నాటికి రావాడవీధిలో నిర్మాణం పూర్తిచేస్తాం మిగిలిన మూడు నిర్మాణాలుచుట్టూ మొక్కలు, రక్షణ కంచె ఏర్పాట్లు చేసిన అనంతరం మహిళా సంఘాలకు అప్పగిస్తాం


న్యూస్‌టుడే, పాలకొండ **- ఏఈ సురేష్, పాలకొండ**

మూడేళ్లు దాటినా

న్యూస్‌టుడే–సోంపేట

1. పైడిగాం నీటిపారుదల ప్రాజెక్టు ఆధునికీకరణ 2 రూ.9.75 కోట్లు 3. మార్చి, 2015 4. మూడోవంతు పనులతో అర్ధాంతరంగా ఆగింది. కేవలం రెండు కిలోమీటర్ల మేర మాత్రమే పనులు జరిగాయి. 5. గుత్తేదారు తక్కువ శాతానికి టెండర్ తీసుకొని పనులు చేయలేక ఆపేశారు. రెండేళ్ల తరువాత అధికారుల ఒత్తిడి మేరకు ప్రారంభించారు. ఇసుక సమస్య రావడం, వర్షాలు మొదలుకావడంతో పనులు ఆగిపోయాయి. 6. ప్రస్తుతం కాల్వలో నీరు ఉన్నందున పనులు చేసేందుకు అవకాశం లేదు. వచ్చే ఖరీఫ్ నాటికి పనులు పూర్తిచేస్తాం

-డి.రంగనాయకులు, డీఈఈ, ఉపకార్యనిర్వాహక ఇంజినీరు



రెండు కిలోమీటర్ల మేర మాత్రమే నిర్వహించిన పైడిగాం ఆధునికీకరణ పనులు

ఆరేళ్లుగా.. అసంపూర్తి

1. నగరంలో పీఎన్‌కాలనీ నుంచి గుజరాతిపేట వరకు సీసీ మురుగు, వరద కాలువల నిర్మాణం2. 13వ ఆర్థిక సంఘం నిధులు రూ.85 లక్షలు 3. 2012 నవంబరులో 4. పనులు నిలిచిపోవడంతో మురుగు, వర్షపునీరు నిల్వలతో కాలువలు పూడిపోతున్నాయి. 5. గుత్తేదారు పనులు కొంత మేర చేయగానే స్థానికులు అడ్డుకున్నారు. పనులు నిలిచిపోవడంతో నిధులు వెనక్కు వెళ్లాయి. మళ్లీ రూ.90లక్షలు వ్యయంతో పనులు మొదలు పెట్టినా స్థానికులు ప్రజాప్రతినిధులను ఆశ్రయించి వారి ఒత్తిడితో పనులు ఆపివేయించారు. నిధులు ఖర్చు చేయకపోవడంతో మళ్లీ వెనక్కు వెళ్లాయి. మళ్లీ రూ.1.50కోట్లతో పనులకు ప్రతిపాదనలు పంపారు. 6 గతంలో చేపట్టిన కాలువలో సైతం పూర్తిస్థాయిలో పూడిక నిండిపోయింది. మళ్లీ పనులు చేపట్టేందుకు టెండర్లను పిలుస్తాం.

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే **- నగరపాలకసంస్థ ఇంజనీర్ జి.వెంకటేశ్వరరావు**



పి.ఎన్.కాలనీలో 10వ లైనులో అసంపూర్తిగా ఉన్న సీసీ కాలువ

ఎప్పటికయ్యేనో..?

నరసన్నపేట, న్యూస్‌టుడే

1. నరసన్నపేట, జలుమూరు భూగర్భ డ్రయినేజీ 2. రూ.8.85 కోట్లు 3. రెండేళ్ల క్రితం 4. దయనీయంగా ఉంది. ఇళ్లలోకి నీరు ప్రవేశిస్తున్నాయి. 5. నరసన్నపేట, జలుమూరులోని సైరిగాంలో డ్రయినేజీ వ్యవస్థ అధ్వానంగానే ఉంది. గతేడాది జనవరి 23న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నరసన్నపేటలోని శ్రీరాంనగర్‌లో భూగర్భ డ్రయినేజి నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు. పలుమార్లు ఇంజినీర్లు, నిపుణులు నరసన్నపేట పట్టణంలో డ్రయినేజీ నిర్మాణంకోసం పరిశీలించారు. అయినా నేటికీ భూగర్భ డ్రయినేజి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. 6. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం..

- రామం, డీఈఈ



కళాశాల కూడలి వద్ద దయనీయంగా ఉన్న డ్రయినేజి వ్యవస్థ

మోడల్

పాతపట్నం, న్యూస్‌టుడే

1. పాతపట్నం మోడల్ డిగ్రీ కళాశాల నిర్మాణం (రూసాలో) 2. రూ.12 కోట్లు 3. 2013 సంవత్సరం 4. కళాశాల, బాలుర, బాలికల వసతి గృహాలు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. 5. వసతి గృహాలకు స్థలం మంజూరు కాకపోవడమే. 6. నాలుగేళ్ల క్రితం రూ.12 కోట్లు నిధులు మంజూరు చేసి కళాశాల భవన నిర్మాణానికి 10 ఎకరాల స్థలం మంజూరు చేశారు. బాలురు, బాలికలకు ప్రత్యేకంగా సుమారు రెండెకరాల్లో స్థలం కేటాయించాల్సి ఉంది. నాటి నుంచి నేటి వరకు జిల్లా కలెక్టరుకు విన్నవించుకోవడం జరుగుతుంది. రెవెన్యూ అధికారులు వసతి గృహాలకు సంబంధించిన స్థలాన్ని మాత్రం కేటాయించడంలేదు. దీంతో పనులు నిలిపిపోయాయి. మరో ఆరు మాసాల్లో గడవు యుగియనుంది. నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉంది.

- ప్రిన్సిపల్ డా. ఎం.మధుసూధనవర్మ



పాతపట్నం మోడల్ కళాశాల

నిధులున్నా.. నిర్మాణమేదీ..

1. ఎచ్చెర్ల మండలంలోనిడ కేశవరావుపేట గ్రామం వద్ద జాతీయ రహదారి నుంచి షేర్‌మహ్మద్‌పురం, ధర్మపురం, పిల్లలవలస మీదుగా కింతలి రోడ్డుకు పోయే రహదారి 2. ప్రధానమంత్రి గ్రామయోజన పథకం కింద రూ. 4.09 కోట్లు 3. 28-06-2015 సంవత్సరంలో శంకస్థాపన 4. నేటికి 26 నెలలు గుడస్తున్నా సగం పనులుకూడా పూర్తికాలేదు. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. 5. ఇప్పటికే గ్రామాల్లో సీసీ రోడ్లు, ఎనిమిది చోట్ల కల్వర్ట్‌లు నిర్మించారు బీటీ రోడ్డు నిర్మించాల్సి ఉంది. వర్షం కారణంగా బీటీ రోడ్డు నిర్మాణం పనులు నిలిచాయి. 6. దీనికి సంబంధించి మెటీరియల్ అంతా సిద్ధంగా ఉంది. ఈ ఏడాది డిసెంబర్ వరకూ పనులు చేపట్టేందుకు గడువు ఉంది. నెల రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేస్తాం.

- కృష్ణమూర్తి, ఏఈ, పంచాయతీరాజ్‌శాఖ.



జాతీయ రహదారికి అనుకొని రెండేళ్ల క్రితం ప్రారంభించిన శిలాఫలకం

న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

రూ.కోట్లున్నా.. ఖర్చు కాలేదు!!

న్యూస్‌టుడే–రాజాం

1.. రాజాం నగరపంచాయతీలో అభివృద్ధి పనుల 2. ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీపీ) కింద రూ.6 కోట్లు 3. 2016లో 4. రహదారులు, కాలవలు లేక నీరు నిలిచి పోతోంది. 5. పనులు పంపకాలు చేసినా అధికారులు నిర్లక్ష్యం కారణంగా ప్రారంబానికి నోచుకోలేదు. 14వ ఆర్థిక సంఘం నిధులూ ఇంతే. రూ.80 లక్షలు మంజూరైనా పనుల ప్రగతి లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జీవోఏపీ) కింద మరో రూ.కోటి విడుదలైన దాని పరిస్థితి అంతే. 6. మంజూరైన నిధులన్నింటికీ ప్రతిపాదనలు పంపాం. కొన్ని పనులు ప్రారంభమయ్యాయి, మరికొన్ని పద్దులకు సాంకేతిక, పాలనా అనుమతులు రావాల్సి ఉంది. జనవరి నాటికి పనులన్నీ పూర్తి చేస్తాం.

- బొడ్డేపల్లి రాము, నగరపంచాయతీ కమిషనర్



ఈరహదారికి ఇరువైపులా కాలువలకు ప్రతిపాదించినా పనులు ప్రారంభం కాలేదు

పదోతరగతి

సాంఘికశాస్త్రం

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^\circ4' – 37^\circ6'$ ఉత్తర అక్షాంశాలు, $68^\circ7' – 97^\circ25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
   1) SBI 2) World Bank 3) Muthoot Finance 4) Government of India 5) SEBI
2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
   1) 23 July 2) 31 July 3) 1 August 4) 13 July 5) 28 July
3. The RBI sold the SGB to buyers through .....
   1) banks 2) designated Post Offices 3) recognized Stock Exchanges 4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above
4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
   1) Individuals 2) HUFs 3) Trusts 4) Universities and Charitable Institutions 5) All of above
5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
   1) 3 grams 2) 8 grams 3) 10 grams 4) 1 gram 5) 12 grams
6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
   1) 5th year 2) 1st year 3) 4th year 4) 2nd year 5) 3rd year
7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
   1) 100 gms 2) 1000 gms 3) 4000 gms 4) 2000 gms 5) 250 gms
8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
   1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs 4) 40 kgs 5) 30 kgs
9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
   1) Bonds are eligible for conversion into DEMAT form
   2) Bonds will be tradable on stock exchanges
   3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
   4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
   5) KYC (Know Your Customer) compulsory to buy
10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
    1) 2.50 % per annum 2) 1.50 % per annum 3) 8.50 % per annum 4) 4.50 % per annum 5) 7.50 % per annum
11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
    1) LIBOR-to-value 2) linked-to-value 3) liability-to-value 4) loan-to-value 5) locker rent-to-value
12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
    1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%
13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
    1)Average Net Bank Credit 2)Adjusted Net Batch Credit 3) Adjusted Nil Bank Credit 4) Adjusted Net Bank Credit 5) Allotment Net Bank Credit
14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
    1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%
15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
    1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%
16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
    1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%
17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
    1) 7.5% 2) 10.5% 3) 6.8% 4) 8.2% 5)10.5%
18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
    1) 1 June 2016 2) 26 February 2016 3) 1 February 2014 4) 21 December 2015 5) 27 November 2014
19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
    1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%
20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
    1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%
21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
    1) Rs.1,000 crore 2) Rs.5,000 crore 3) Rs.500 crore 4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ప్రతిభ

ఉద్యోగాలు Jobs



ముఖ్యమైన తేదీలు

★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు
★ ఇస్రోలో అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు
★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: 15 సెప్టెంబరు
★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: 4 సెప్టెంబరు

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
✦ వ్యవధి: ఏడాది.
✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకాట్రానిక్స్ ఇంజినీరింగ్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
✦ స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: **31 ఆగస్టు**
వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటిస్ - 80, టెక్నీషియన్ అప్రెంటిస్ - 59)
✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేదీ: **2 సెప్టెంబరు**
✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 32.
✦ రిజిస్ట్రార్ - 1.
✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
✦ జూనియర్ ఇంజినీర్ - 3. ✦ స్టాఫ్ నర్స్ - 4
✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..
www.eenadupratibha.net

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 15116
✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
✦ పట్వారీ - 140
✦ లీగల్ అసిస్టెంట్ - 13
✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
✦ ప్రైమరీ టీచర్ - 4366
✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
✦ డ్రాయింగ్ టీచర్ - 295
✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్స్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
✦ మ్యూజిక్ టీచర్ - 46
✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేదీ: **15 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్‌ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 16
✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేదీ: **31 ఆగస్టు**
వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: 36
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్‌ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేదీ: **6 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).

అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.

లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
✦ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.
✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✦ చివరి తేదీ: **4 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

✦ సీట్ల సంఖ్య: 23.
✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు
వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

గులాబీ రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు

గుంటూరు, న్యూస్‌టుడే: పత్తిలో కాయ తొలిచే గులాబీ రంగు పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి దామోదరనాయుడు సూచించారు. గుంటూరు లక్ష్మీపురంలోని కాటన్ అసోసియేషన్ హాలులో పత్తిలో గులాబీ రంగు పురుగు యాజమాన్యంపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పత్తి పరిశోధన శాస్త్రవేత్తలు ఈ సమావేశానికి హాజరై సలహాలు, సూచనలు అందజేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా గులాబీ రంగు పురుగు గురించి రైతుల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించామని దామోదరనాయుడు తెలిపారు. ఈ పురుగు ఉనికిపై పంట కాలంలో ప్రతి వారం రైతులకు సంక్షిప్త సందేశాలు అందజేసి చైతన్యం తీసుకువస్తామని వివరించారు. పత్తి పంట దగ్గరలో బెండ, తుత్తుర బెండ వంటి కలుపు లేకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వెల్లడించారు.

శ్రీకూర్మం దేవస్థానంలో నేటి పూజలు

● ఉదయం ఆరు గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం. ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, సర్వదర్శనం. ● సాయంత్రం 7:30 గంటలకు నిత్య తిరువారాధన, మంగళాశసనం. ● రాత్రి 8 గంటలకు పవళింపు సేవ. – గార, న్యూస్‌టుడే

ఆదిత్య దర్శనం

● అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి బుధవారం వేకువజామున నాలుగు గంటలకు మేల్కొలుపు సేవ, అనంతరం సుప్రభాతసేవ, ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యార్చనలు. ● ఆరు గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం. ● 7.30 నుంచి 11.30 గంటల వరకు అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చన. ● ఎనిమిది నుంచి ఒంటిగంట వరకు సూర్యనమస్కార సేవలు. ● ఆలయంలో శ్రీసిద్ధిబుద్ధి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, అర్చనలు ● నవగ్రహ మంటపంలో నవగ్రహాలకు నిత్యార్చనతో పాటు బుధగ్రహానికి ప్రత్యేక పూజలు, అర్చనలు ● మధ్యాహ్నం 12 గంటలు నుంచి నిత్యాన్నదానం ● 12.30 గంటలకు స్వామికి మహారాజభోగం. ● మధ్యాహ్నం రెండు గంటల నుంచి 3.30 గంటల వరకు స్వామివారి పవళింపుసేవ. ● సాయంత్రం ఆరు గంటలకు మంత్రపుష్పం, మహాహారతి. ● రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపుసేవ. – న్యూస్‌టుడే, అరసవల్లి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమా ఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్ పెప్పర్ ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్ పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ – ఉమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడో చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

HBO: ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

సీతాఫలం సాగు వివరాలు



అడవుల్లో లభ్యమయ్యే చిరు అటవీ ఉత్పత్తుల్లో సీతాఫలం ప్రధానమైనది. దీనిని తోటల్లో నాటి, కొన్ని మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని కృషివిజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త బి.చంద్రమౌళి, డాక్టర్ ఎం.చైతన్యకుమారి తెలిపారు.

సీతాఫలం ప్రధానంగా ఉష్ణమండల పంట. ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. పుష్పించే దశలో పొడి వాతావరణం, కాయ ఏర్పడే దశలో అధిక తేమ, 50-75 సెం.మీ. వర్షపాతం సీతాఫలం పంటకు అనుకూలం. చౌడు, క్షార గుణం కలిగిన నేలల్లో మినహా అన్ని రకాల నేలల్లోనూ సాగు చేయవచ్చు. మురుగు నీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు సైతం సీతాఫలం సాగుకు అనుకూలం.

మొక్కలు నాటే విధానం: 60×60×60 సెం.మీ. పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రా. ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కొమ్మల కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి. అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించాలి.

నీరుకట్టే విధానం: మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. పిచ్చర్ పద్ధతి(కుండల ద్వారా)లో నీటిని మొక్కలకు అందించవచ్చు. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. పొడి వాతావరణ పరిస్థితుల్లో మొక్కల చుట్టూ మొదళ్లలో వరి పొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

ఎరువులు: కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రాములు నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్‌ను వేసుకోవచ్చు.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం (విజయనగరం జిల్లా)

మునగ సాగులో మెలకువలు



మునగను ఏక, బహు వార్షిక పంటగా సాగు చేసుకోవచ్చు. ఎర్రనేలలు అత్యంత అనుకూలం. నేల ఉదజని సూచిక 60-80 వరకూ ఉన్నా సాగుచేయవచ్చు.

★ ఏక వార్షిక రకం పీకేఎం-1. ఈ రకాన్ని ఎకరానికి 250 గ్రాములు గింజల చొప్పున నేరుగా పొలంలో విత్తుకోవచ్చు లేదా పాలిథిన్ సంచుల్లో విత్తి, ఆ తర్వాత వాటిని పొలంలో నాటుకోవచ్చు.

★ బహువార్షిక రకాలైన జాఫ్నా రకాన్ని 90-100 సెం.మీ. పొడవు 5-8 సెం.మీ. మందం గల కొమ్మలు నాటి వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు అవసరమవుతాయి. సెప్టెంబర్ వరకూ నాటుకోవచ్చు.

★ మొక్క నాటే ప్రతీ గుంతలో 10 కిలోల పశువుల ఎరువు, 250 గ్రాములు వేప పిండి, సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి. నాటిన 3, 6, 9 నెలలకు ఒకసారి ఒక్కో మొక్క వద్ద 100 గ్రాములు యూరియా, 80 గ్రాములు ఎమ్‌వోపీ వేసి నీరు పెట్టాలి. విత్తిన 90వ రోజు జిబ్బరెల్లిక్ ఆసిడ్ ద్రావణాన్ని పిచికారి చేయడం ద్వారా కాయపొడవు, బరువు, గుజ్జు, విత్తన శాతం పెరుగుతుంది.

★ విత్తనం మొలకెత్తే వరకూ మూడు రోజులకు ఒకసారి నీటి తడివ్వాలి. తర్వాత 10-15 రోజులకు ఒకసారి ఇస్తే సరిపోతుంది. మొక్కల వరుసల మధ్య అంతర పంటలుగా అలసంద, బెండ, వంగ, బీన్స్ మొదలైన వాటిని పండించవచ్చు.

★ మొక్కలు 75 సెం.మీ. ఎత్తు పెరిగిన తర్వాత, నాటిన 60-90 రోజుల్లోపు చివరి అంచులు తుంచివేయాలి.



సమీక్షల హోరు.. పనుల జోరు..

వంశధార కాలువలపై వంతెనల నిర్మాణం

కొరవ వద్ద పూర్తి చేసి రాక పోకలకు అనుమతించిన రోడ్డు

ఈనాడు - శ్రీకాకుళం

ముఖ్యమంత్రి గట్టిగా ప్రశ్నించడం మంత్రులు సమీక్షలు నిర్వహించటం ఉన్నత స్థాయి అధికారుల నిత్యం పరిశీలన చేయటం మొత్తంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవటం... - ఇవన్నీ కలసి 'వంశధార' ప్రాజెక్టు పనులు వేగం పుంజుకోవటానికి దోహదమయ్యాయి. ప్రభుత్వం అనుకున్నంత కాకున్నా...గతంలోకంటే మెరుగే అని భావిస్తున్నారు. వర్షాలు పడితే ఎలా? అనే సందేహాలను కూడా పటాపంచలు చేస్తూ...ఆ కొద్దిసేపు ఆపినా వెనువెంటనే ప్రారంభించేయటం సంతోషించదగ్గ అంశం. కొన్ని చోట్ల వంశధార కాలువలపై వంతెనల నిర్మాణాలు వేగం పుంజుకోవటంతో ప్రజల రాకపోకలకు వీలుపడుతోంది.

హిరమండలం జలాశయాన్ని నింపాలంటే కాట్రగడ నుంచి జలాశయం వరకు నీటిని నడిపించాలి. దాదాపుగా 33 కి.మీ. పొడవునా నీటిని కాలువల్లో పారించాలి. ఆ మేరకు కాలువల నిర్మాణాలు దాదాపుగా పూర్తి కావచ్చాయి. కాలువలు నిర్మించినంతనే నీటిని పారించడం సులభం కాదు. చిన్నా పెద్దా రహదారులు.. ప్రధాన రోడ్డు మార్గాలు.. చిన్నాపెద్దా గెడ్డలు వంటి అడ్డంకులు ఉన్నాయి. రోడ్డులను దాటించాలంటే వంతెనలు నిర్మించాలి. గెడ్డలను దాటించాలంటే.. కాలువల అడుగు నుంచి మార్గాలను సుగమం చేయాలి. అంటే.. అండర్‌టన్నెళ్లు నిర్మించాలి. గతంలో పనులు చేపట్టిన గుత్తేదారులు అర్ధంతరంగా ఈ పనులను ఎక్కడివక్కడే వదిలేశారు. కొన్నింటిని అసలు చేపట్టనేలేదు. కొత్తగా ప్యాకేజీలను దక్కించుకున్న గుత్తేదారులు సైతం.. నిన్నమొన్నటి వరకు చూసీచూడనట్లు విడిచిపెట్టారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకోవడంతో వర్షాకాలంలోనూ పనులు నిలిపేయకుండా కొనసాగిస్తున్నారు.

విజయదశమి నాటికి మరో 12 : కాట్రగడ నుంచి 13వ కి.మీ. వరకు కూడా గతంలో నెమ్మదించిన 87వ ప్యాకేజీ పనులు కాస్త ముందు వెనకకు సాగుతున్నా.. గతంతో పోలిస్తే కొంత మెరుగన్న భావన ఇంజినీరింగు వర్గాల్లో వ్యక్తమవుతోంది. అయితే నిరంతరం కొనసాగాలని ఆశిస్తున్నారు. నిత్యం వారి వెంట పడాల్సి రావడం కూడా వారి ఆందోళనకు కొంత కారణం. కాట్రగడ వద్ద చేపట్టిన కాంప్లెక్సు, మళ్లింపు కాలువ.. సైడ్‌వియర్ వంటి నిర్మాణాలను పక్కన పెడితే.. కాలువను పారించే 13 కి.మీ. పొడవునా మరికొన్ని నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఈ ప్యాకేజీలో 25 నిర్మాణాలను చేపట్టాల్సి ఉంది. ఇప్పటి వరకు ఒకే ఒక్కటి పూర్తయింది. మరో 12 విజయదశమి నాటికి పూర్తి చేసి మార్గం సుగమం చేయాలని ఇంజినీరింగు అధికారులు కృతనిశ్చయంతో ఉన్నారు.

ఇలా సాగుతున్నాయి: కాట్రగడ నుంచి 13.447 కి.మీ. వరకు 87వ ప్యాకేజీ. 13.477 కి.మీ నుంచి నుంచి 33.704 కి.మీ. వరకు 88వ ప్యాకేజీ. 87వ ప్యాకేజీ కంటే 88వ ప్యాకేజీలోనే కాస్త వేగం కనిపిస్తోంది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక కంటే తక్కువే అయినా.. మొదటి ప్యాకేజీతో పోలిస్తే మాత్రం కాస్త ముందుంది. 88వ ప్యాకేజీలో 33 నిర్మాణాలను చేపట్టాల్సి ఉంది. వీటిలో ఇప్పటికే 28 పూర్తయ్యాయి. మరో నాలుగు ఆరంభం కావాల్సి ఉన్నప్పటికీ చిన్నచిన్న నిర్మాణాలు కావడంతో అంత పెద్ద ఇబ్బంది కాదనేది ఇంజినీరింగు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రధాన మార్గాల్లోని వంతెనలపై ఈ ప్యాకేజి దృష్టి పెట్టింది. అలికాం - బత్తిలి ప్రధాన మార్గంలో ఈ ప్యాకేజీ పరిధిలో రెండువరుసల రహదారి వంతెనలు నాలుగు చేపట్టాల్సి ఉంది. ఈ మార్గంలో సతివాడ, కొరమ, పెద్దదిమిలి వద్ద మూడు చోట్ల వంతెనలను పూర్తి చేసి.. రహదారిని కూడా షురూ చేసేశారు. గూనభద్ర వద్ద వంతెన పూర్తి కావచ్చింది. ఆ ప్రాంతంలో పనులను పరిశీలించినప్పుడు ప్రస్తుతం అక్కడ అప్రోచ్ రోడ్డు నిర్మాణాలను చేస్తున్నట్లు కనిపించింది. దిమ్మిడిజ్వాలలో రెండు, గూడల, పాలేరులో రెండు వంతెనలు, పోలవరంలో ఒక వంతెన నిర్మాణాలు కూడా పూర్తయ్యాయి. పూతికవలసకు వెళ్లే రోడ్డు కూడా అప్రోచ్ మార్గం పూర్తవ్వడంతో వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేశారు. కర్లెమ్మ, ఇసకగూడ వంతెనలు నిర్మాణంలో ఉన్నాయి. మెట్టూరు, నేరడి, ఎన్నిరామయ్యపేట వంతెనలకు మార్గాలు ప్రారంభించారు. మర్రిపాడు చాలా పెద్ద గెడ్డ. వంశధార కాలువ కింది నుంచి ఈ గెడ్డను మళ్లించేందుకు వీలుగా అడ్డబంగి వద్ద అండర్‌టన్నెల్ నిర్మాణం కూడా పూర్తి కావచ్చింది. మరో 300-400 క్యూ.మీ. మేర కాంక్రీటు పనులు మాత్రమే దీనికి మిగిలి ఉంది.



పారాపురం జలాశయం నుంచి నీటిని పారించే అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ కం రోడ్డు బ్రిడ్జి

మొత్తం పనుల్లో ఇప్పటి వరకు 21 నిర్మాణాలకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఇక ప్రారంభించాల్సినవి నాలుగు మాత్రమే. సింగిడి దగ్గర జలాశయంలోకి చేరేందుకు, బయటకు వెళ్లేందుకు ఇన్‌ఫాల్, అవుట్‌ఫాల్ స్లూయిజ్‌ల నిర్మాణాలను.. వాటితో పాటు అక్కడే సర్‌ప్లస్ వియర్ పనులను చేపట్టాల్సి ఉంది. 11కి.మీ వద్ద యూటీ పనులను ఆరంభించాల్సి ఉంది.



అలికాం - బత్తిలి ప్రధాన రహదారిపై పెద్దదిమిలి వద్ద నిర్మించిన రోడ్డు

అడ్డంకులను అధిగమిస్తున్నాం

సింగిడి వద్దనే మూడు పనులు చేపట్టాలి. ఇన్‌ఫాల్, అవుట్‌ఫాల్, సర్‌ప్లస్ వియర్ పనులకు చిన్న చిన్న అడ్డంకులు ఎదురవుతున్నాయి. వాటిని అధిగమించాల్సి ఉంది. అందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. కలెక్టర్ ధనంజయరెడ్డి రెవెన్యూ అధికారులను పంపించి అక్కడి గ్రామస్తులతో చర్చలు నిర్వహిస్తున్నారు. ఆ గ్రామాలు ముంపు పరిధిలోకి రావు. అయినా పరిహారం కోరుతుండటంతో ఇబ్బంది తలెత్తుతోంది. వాటిని అధిగమించగానే పనులు చేపడతాం. 11వ కి.మీ. అండర్‌టన్నెల్ పనులు చేసేందుకు ఉపక్రమించేసరికి ఇటీవలి వర్షాలకు కాలువల్లోకి బాగా నీరు చేరిపోయింది. ఆ నీటిని బయటకు పంపించాక పనులు చేపట్టాల్సి ఉంది. ఆ మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.

-విజయకుమార్, పర్యవేక్షక ఇంజినీరు, వంశధార ప్రాజెక్టు

క్లస్టర్లపై కసరత్తు

- మండలాల నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- ఎ, బి, సి గ్రేడులుగా విభజన

నరసన్నపేట, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ క్లస్టర్ల వ్యవస్థ పునర్వ్యస్తీకరణకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుతమున్న క్లస్టర్ల విధానంలో మార్పులు తీసుకొచ్చి మరింత పరిపాలనా సౌలభ్యానికి నిర్ణయించింది. ఈమేరకు పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ బి.రామాంజనేయులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మండలాల్లోని పంచాయతీ క్లస్టర్ల సంఖ్య పెరగనుంది. క్లస్టర్ల పునర్వ్యవస్థీకరణలో భాగంగా క్లస్టర్ల గ్రేడింగ్ సైతం మారనుంది. మండలాల వారీగా కొత్తగా క్లస్టర్ల నిర్మాణాలపై మండల పరిషత్తులు కసరత్తు చేసి రెండు రోజులు కిందట రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాయి. జిల్లాలో 1099 గ్రామపంచాయతీలకుగానూ ప్రస్తుతం 565 క్లస్టర్లు ఉన్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన గ్రేడింగ్ విధానంతో పలు మండలాల్లో క్లస్టర్ల సంఖ్య పెరగనుంది. ఇప్పటి వరకు జిల్లాలో గ్రేడ్-1 క్లస్టర్లు 33, గ్రేడ్-2 క్లస్టర్లు 22, గ్రేడ్-3 క్లస్టర్లు 129, గ్రేడ్-4 క్లస్టర్లు 381 ఉన్నాయి. అయితే ప్రస్తుతం మారుతున్న నిబంధనలకు అనుగుణంగా ఎ, బి, సి గ్రేడులుగా మార్పులు తీసుకొస్తున్నారు.

ఏడు సూచికలతో కొత్త క్లస్టర్లు ఏర్పాటు.. : ప్రభుత్వం కొత్త క్లస్టర్ల ఏర్పాటుకు 7 సూచికలతో పునర్వ్యవస్థీకరణ చేపడుతోంది. 2011 జనాభా ప్రకారం పంచాయతీల్లో 5 వేల మంది జనాభా పైబడి ఉన్నా, రూ.50 లక్షల ఆదాయం కలిగి ఉన్నా గ్రేడ్-ఎ క్లస్టరుగా నిర్ణయిస్తారు. అలాగే 3 వేల మంది నుంచి 5 వేల మంది జనాభా కలిగి ఉండి, రూ. 30 లక్షల ఆదాయం కలిగి ఉన్న పంచాయతీలను గ్రేడ్-బిగా గుర్తించనున్నారు. మిగిలిన పంచాయతీల్లో రెండేసి పంచాయతీలను ఒక క్లస్టరుగా నిర్ణయించి గ్రేడ్-సిగా పరిగణిస్తారు.

ఆరు గ్రేడ్‌లతో ఆరంభం...: పంచాయతీరాజ్ పాలనలో తొలుత ఆరు గ్రేడులతో ప్రారంభమైంది. 1, 2 గ్రేడుల పంచాయతీలకు ఈవోలను నియమించేవారు. 3,4 గ్రేడుల పంచాయతీలకు వీడీవోలు, ఇతర శాఖలకు చెందిన ఉద్యోగులను కార్యదర్శులుగా నియామకం చేపట్టారు. ఇక 5వ గ్రేడు పంచాయతీలకు ఒప్పంద కార్యదర్శులుగా, 6వ గ్రేడు పంచాయతీలకు సర్వీస్ కమిషన్ నియామకపు కార్యదర్శులు ఉన్నారు. 2010లో ప్రభుత్వం నాలుగు గ్రేడులుగా కుదించింది. ఇందులో గ్రేడ్-1కు ఈవో, వీడీవోలు, గ్రేడ్-2 పంచాయతీ క్లస్టర్లకు ఇతర శాఖలకు చెందిన ఉద్యోగులు, గ్రామపంచాయతీల్లో జూనియర్ సహాయకులకు పదోన్నతులు కలిగినవారిని నియమించారు. గ్రేడ్-3 క్లస్టరు పంచాయతీలకు వీఆర్వోలు, స్వచ్ఛంద పదవీ విరమణ పొందినవారి కుటుంబ సభ్యులను నియమించారు. గ్రేడ్-4 పంచాయతీ క్లస్టర్లకు సర్వీస్ కమిషన్ నుంచి నియామకాలు జరిగేవి. 2001 పంచాయతీ కార్యదర్శుల నియామకం జరిగి, 2008లో క్లస్టర్ల విధానం అమల్లోకి వచ్చింది.



నరసన్నపేట మండల పరిషత్తు కార్యాలయం

క్లస్టర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు కోరాం...

ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా కొత్త క్లస్టర్ల ఏర్పాటుకు మండలాల నుంచి ప్రతిపాదనలు కోరాం. వీటిని ప్రభుత్వానికి నివేదిస్తాం.

-బి.కోటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి

శ్రీముఖలింగేశ్వర దర్శనం

బుధవారం వేకువజామున 5 గంటలకు సుప్రభాతసేవ, ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సర్వదర్శనం, ఆ సమయంలో శివపంచాయతన ఉన్న సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్నభోగం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కవాటబంధనం, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం, సాయంత్రం 5.30 గంటలకు నీరాజనం, సాయంత్రం 6 గంటల నుంచి సరస్వతీదేవి సహస్ర నామ స్తోత్ర పారాయణం, క్షీరాన్న భోగం, మంత్రపుష్పం, రాత్రి 8 గంటలకు పవళింపుసేవ.

-న్యూస్‌టుడే(శ్రీముఖలింగం), జలుమూరు

అభివృద్ధి చేస్తే సర్వాంగ సుందరమే

అరసవల్లి ఆలయంలో అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే : ప్రణాళిక ప్రకారం అరసవల్లి సూర్యనారాయణ స్వామివారి ఆలయం అభివృద్ధి చేస్తే సర్వాంగ సుందరంగా మారుతుందని జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం పుష్కరిణి, అమ్మవారి గుడి సమీపంలోని స్థలాన్ని, ఆలయం పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పుష్కరిణిని పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలన్నారు. దేవాలయానికి సంబంధించి ఖాళీ స్థలాలను పరిశీలించి పునరావాస కార్యక్రమాలు, దుకాణాలు ఏర్పాటు వంటి చర్యలపై చర్చించారు. ఆలయం పరిసరాల అభివృద్ధి కోసం 1.49 ఎకరాలు అవసరమన్నారు. ఆలయం చుట్టుపక్కల 79 నిర్మాణాలు ఉన్నాయని, 63 కుటుంబాలు దుకాణాలు నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నారని ఆలయ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జేసీ కె.వి.ఎన్.చక్రధరబాబు, నగరపాలక సంస్థ కమిషనర్ పి.ఎ.శోభ, ఆర్డీఓ బలివాడ దయానిధి, ఈఓ వి.శ్యామలాదేవి, సర్వేశాఖ సహాయ సంచాలకుడు డి.బి.బి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న కలెక్టర్ కె.ధనంజయరెడ్డి

హాయ్! బుజ్జీ!!

> అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది
>
> - అబ్దుల్ కలాం

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం


నవ్వుల జల్లులు!





టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?
బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం



టీచర్: రాముా! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?
రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶ సరే కిట్టూ. బైబై మరి!

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు □□
2. Beatలో తిను □□□
3. Teamలో తేనీరు □□□
4. Stageలో వయసు □□□
5. Priceలో మంచు □□□
6. Partలో కళ □□□
7. Phoneలో ఒకటి □□□
8. Earthలో చెవి □□□

- ఎస్. మణెమ్మ, కాజీపేట

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి





చిలిపి ప్రశ్న: నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

జవాబులు: బొమ్మలో ఉన్నవి: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది కప్పలూ ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X



చి'వరి' ఆశలు!!

(మొదటిపేజీ తరువాయి) ఇటుగా ఇంకా వరి నాట్లు పడాల్సిన విస్తీర్ణం ఇది! ఇప్పటికే ఖరీఫ్ చాలా చాలా వరకు కరిగిపోయింది. రైతులు మరింత జోరు పెంచకపోతే తరువాత ఊడుపులు చేసినా ఫలితం ఉండదు. పంట పెట్టుబడులు సైతం చేతికి అందని పరిస్థితి నెలకొంటుంది. ముదిరిన నారుతో ఊడుపులు చేసినా.. దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. వ్యవసాయాధికారులు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. సాధారణ సాగు విస్తీర్ణంతో పోల్చితే 97,720 ఎకరాల్లో ఇంకా దమ్ములు పూర్తి కాలేదని వ్యవసాయశాఖ అధికారికంగా ప్రభుత్వానికి నివేదించింది. వర్షాలు అనుకూలించక పోవడమే దీనికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఆగస్టు చివరికల్లా లక్ష్యాలు చేరుకోవచ్చని అంచనా వేశారు. జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఎక్కడా సాధారణ విస్తీర్ణం సైతం చేరుకోలేక పోయారు. వాస్తవానికి వ్యవసాయాధికారులు ఈ ఏడాది సాధారణ లక్ష్యానికి మించి సాగవుతుందని అంచనా వేశారు. కాని అంచనాలు కాస్త తప్పాయి.

'జూన్ ఒకటో తేదీ నుంచి సెప్టెంబరు నెలాఖరు వరకు ఖరీఫ్ కాలంగా వ్యవసాయశాఖ పరిగణిస్తుంది. ఈ సమయంలో కురిసిన వర్షాన్ని ప్రామాణికంగా తీసుకుంటుంది. అయితే జూన్‌లోనే వర్షాలు అనుకూలించలేదు. అయినా రైతులు సాహసించి వరినారుమళ్లు పోసేశారు. ఇప్పటికీ చాలా చోట్ల దమ్ములు పూర్తి కాలేదు. వరి నారు పోసిన 21 రోజుల్లోగా ఊడుపులు చేయాలి. మరో వారం రోజులు అటు... ఇటు అయినా ఫరవాలేదు. కాని నెలలు దాటిపోవడంతో వరి ఆకు బాగా ముదిరిపోయింది. ఇప్పుడిప్పుడు వర్షాలు అనుకూలిస్తుండడంతో రైతులు దమ్ములు చేస్తున్నారు. ముదిరిన నారుతో దిగుబడులు తగ్గుతాయని వ్యవసాయాధికారులు అంటున్నారు. జిల్లాలో 2,03,695 హెక్టార్లలో వరి సాధారణ సాగుగా గుర్తించారు. ఆగస్టు 22వ తేదీ నాటికి 1,64,607 హెక్టార్లలో దమ్ములు పూర్తయ్యాయి. మరో 39,088 హెక్టార్లలో ఇంకా వరి నాట్లు పడాల్సి ఉంది.

☛ పాతపట్నం మండలంలో 7,435 హెక్టార్లకు ఇంత వరకు 5,895 హెక్టార్లలో మాత్రం వరి సాగు పూర్తయింది. మరో 1,540 హెక్టార్లలో ఊడుపులు జరగాల్సి ఉంది. కీలక సమయంలో వర్షాలు అనుకూలించక పోవడమే దీనికి కారణం.

☛ పలాసలో 5,152 హెక్టార్లకు గాను 3,251 హెక్టార్లలో మాత్రమే నాట్లు పడినట్లు వ్యవసాయాధికారులు గుర్తించారు. మరో 1,901 హెక్టార్లలో నాట్లు పడాల్సి ఉండటంతో రైతుల్లో హైరానా మొదలైంది. సాధారణ సాగు మేరకైనా పూర్తి చేసేందుకు వ్యవసాయధికారులు చర్యలు చేపడుతున్నారు.

☛ 'మడ్డువలస ప్రధాన కుడికాలువ, ఇతర సాగునీటి వనరులుండే రేగిడి మండలంలోనూ దయనీయ పరిస్థితి నెలకొంది. 6,252 హెక్టార్లలో వరి నాట్లు పడాల్సి ఉండగా, ఇంత వరకు 4,910 హెక్టార్లలో మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 1,342 హెక్టార్లలో నాట్లు పడాల్సి ఉందని అధికారులు గుర్తించారు. వాస్తవానికి చాలా ముందుగానే ఇక్కడ దమ్ములు మొదలయినా ఇంకా సాధారణ విస్తీర్ణం కూడా చేరలేదు.

☛ చినుకు పడితే ముంచెత్తే సంతకవిటి మండలంలోనూ ఇదే పరిస్థితి చోటు చేసుకుంది. ఇక్కడ 7,126 హెక్టార్లలో ఊబాలు పడాల్సి ఉండగా, ఆగస్టు 22వ తేదీ నాటికి కేవలం 6,010 హెక్టార్లలో మాత్రమే నాట్లు వేశారు. ఇప్పటికే చాలా చోట్ల ఈ మండలంలో వరదలు ముంచెత్తాయి. నారాయణపురం ఆనకట్ట వద్ద వరద పలు మార్లు పోటెత్తింది. అయినా కొన్ని గ్రామాల్లో ఇంకా దయనీయ పరిస్థితి కొనసాగుతోంది.


ఇటీవల వేసిన నాట్లు

జిల్లాలో ఇతర ప్రధాన పంటల సాగు ఇలా (హెక్టార్లలో)

పంట	సాధారణం	సాగు అయింది
చెరకు	6,011	4,410
వేరుశనగ	5,627	1,525
పత్తి	9,080	5,483
మొక్కజొన్న	8,258	7,756
పసుపు	213	204
గోగు	2,607	1,252
మిరప	37	11
నువ్వులు	890	71
మినుము	433	66
పెసర	731	115
కంది	688	411
రాగి	333	96
సజ్జలు	233	74
జొన్న	55	07
ఉల్లి	14	01

ఇతర పంటలదీ ఇదే పరిస్థితి

జిల్లాలో వరితో సహా మొత్తం 2,38,930 హెక్టార్లలో పంటలు సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. దీన్ని సాధారణగా సాగుగా పేర్కొంది. ఆగస్టు 22వ తేదీ సాయంత్రానికి కేవలం 1,86,093 హెక్టార్లలో మాత్రమే సాగైనట్లు వ్యవసాయశాఖాధికారులు గుర్తించారు. 52,837 హెక్టార్లలో పంటలు వేయలేదు. ప్రధాన పంటలైన వరితోపాటు వేరుశనగ, చెరకు, పత్తి, మొక్కజొన్న, గోగు, తదితర పంటలు సాధారణ సాగు విస్తీర్ణం మేరకైనా చేరుకోలేక పోయాయి. జిల్లాలో అత్యధిక జ్యూట్ పరిశ్రమలున్నా..గోగు విస్తీర్ణం మాత్రం పెరగడం లేదు. 2,607 హెక్టార్లుకు గాను 1,252 హెక్టార్లకే ఇంత వరకు పరిమితమైంది. ఇది జ్యూట్ పరిశ్రమలపై ప్రభావం చూపనుంది.

జలుమూరు.. ముందంజ

వరి సాగులో జలుమూరు మండలం మిగిలిన 37 మండలాలకు ఆదర్శంగా నిలిచింది. సాధారణ సాగు విస్తీర్ణానికి మించి ఇక్కడ సాగైనట్లు వ్యవసాధికారులు గుర్తించారు. 8,087 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణం. ఈ నెల 22వ తేదీ నాటికి 8,200 హెక్టార్లకు చేరుకుంది. వంశధార నీరు అందుబాటులో ఉండటంతో సాగు పరుగులు పెట్టినట్లు భావిస్తున్నారు. మిగిలిన ఏ మండలంలోనూ సాధారణ విస్తీర్ణం చేరుకోలేక పోయారు.

నెలాఖరుకు ఆశాజనకం

ఖరీఫ్ సాగు కాస్త వెనుకబడిన మాట వాస్తవమే. వరి సాధారణ విస్తీర్ణం కంటే కాస్త తగ్గింది. ఈ నెలాఖరు నాటికి సాధారణ సాగు విస్తీర్ణం దాటిపోతుంది. వర్షాలు ఆగస్టులో బాగా అనుకూలిస్తున్నాయి. కవిటి మండలం మినహా అన్ని చోట్లా వర్షపాతం అనుకూలంగా ఉంది. వరినారు కాస్త ముదిరినా దిగుబడులపై పెద్దగా ప్రభావం చూపదు. కొన్ని చోట్ల వర్షాల్లేక ఆకు మాడిపోయిందంటున్నారు. ముదిరినా, కాస్త దెబ్బతిన్నప్పుడు ఒక పన ఎక్కువ వేసి ఊడ్చుకోవాలి.

– గుడికందుల రామారావు, వ్యవసాయశాఖ జేడీ, శ్రీకాకుళం


స్పిల్‌వే కాలువ పనులు పరిశీలిస్తున్న నాణ్యత నియంత్రణ తనిఖీ ఈఈ గోపాలరావు, డీఈఈ బ్రహ్మానందం, ఏఈలు

వంశధార జలాశయం పనుల పరిశీలన

హిరమండలం, న్యూస్‌టుడే: వంశధార జలాశయం పనులు మంగళవారం నాణ్యత నియంత్రణ తనిఖీ విభాగం ఈఈ గోపాలరావు పరిశీలించారు. స్పిల్‌వే కాలువ హెచ్‌స్లూయిస్ పనులను ఆయన పరిశీలించి డీఈఈ బ్రహ్మానందానికి పలు సూచనలిచ్చారు. పనులు నాణ్యతతో చేపట్టాలని ఆయన తెలిపారు. లింక్ కాలువ పనులను పరిశీలించారు. స్పిల్‌వే కాలువ హెడ్ స్లూయిస్‌కు జియాలజిస్టుల అనుమతులు వచ్చాయని ఈ సందర్భంగా డీఈఈ తెలిపారు. ఈయనతో పాటు ఏఈ హరీష్ ఉన్నారు.

మొరాయించిన గూడ్సు రైలు

గంట ఆలస్యంగా నడిచిన రైళ్లు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: విశాఖపట్నం నుంచి పలాస వెళ్తున్న గూడ్సు రైలు శ్రీకాకుళం రోడ్డు రైలు నిలయం దాటిన తర్వాత తాండ్రాసిమెట్ట కొండ వద్ద సాంకేతిక సమస్య కారణంగా మొరాయించిది. మంగళవారం మధ్యాహ్నం 2.20 గంటలకు నిలిచిన రైలు ఇంజిన్‌ను ఎంత ప్రయత్నించినా పని చేయకపోవడంతో రైలు గార్డు ఇచ్చిన సమాచారంతో అధికారులు అప్రమత్తమై పలాస వైపు వెళ్లే రైళ్లను నిలిపివేసారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో మరో రైలు ఇంజిన్ సహాయంతో నిలిచిపోయిన గూడ్సును తిరిగి శ్రీకాకుళం రోడ్డు రైలు నిలయంలోని ఒకటో నెంబరు ప్లాట్‌ఫారంకు తరలించారు. దీంతో పలాస వైపు వెళ్లే రైళ్లన్నీ సుమారు గంట ఆలస్యంగా నడిచాయి.



గూడ్సు రైలును మరో రైలు ఇంజిన్‌తో శ్రీకాకుళం రోడ్డు రైలు నిలయానికి తరలిస్తున్న దృశ్యం

ఎట్టకేలకు విద్యుత్తు స్తంభాల మార్పు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: రూ. 6.80 కోట్లతో జరుగుతున్న కోటబొమ్మాళి రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నిర్మించిన మురుగు కాలువలకు ఆనుకుని ప్రధాన రహదారిలో విద్యుత్తు స్తంభాలను మార్చుతున్నారు. తాజాగా గుత్తే దారుడు వీటికి అవసరమైన సొమ్ములు తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థకు చెల్లించడంతో ఇందుకు అవసరమైన విద్యుత్తు స్తంభాలు, సామగ్రిని హుటాహుటిన తీసుకొచ్చారు. తాజాగా రహదారులు, భవనాలశాఖ, విద్యుత్తు శాఖ అధికారులు సంయుక్త పరిశీలన నిర్వహించారు. అనంతరం యుద్ధ ప్రాతిపదికన స్తంభాలను మార్పు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపి వేస్తూ అవసరమైన పనులు చేపడుతున్నారు. ఇందుకు భారీ క్రేన్లు వినియోగిస్తున్నారు.

అథ్లెటిక్స్‌లో రెండో రోజు విజేతలు వీరే..

పెదవేగి, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా పెదవేగి జవహర్ నవోదయ విద్యాలయలో కోస్తా జిల్లాల అథ్లెటిక్స్, ప్రదర్శన మంగళవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు క్రీడల్లో ఎంపికలు నిర్వహించారు. అదే విధంగా ఆరు అంశాలకు సంబంధించిన ప్రదర్శన చేశారు. ప్రిన్సిపల్ జి. మల్లికార్జునబాబు పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. పోటీలలో గెలుపొందిన వారు హైదరాబాదు రీజియన్ పరిధిలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. పోటీలలో విజేతల వివరాలు ఇలా ఉన్నాయి.

బాలుర విభాగంలో: ● ట్రిపుల్ జంప్‌లో అండర్-17 విభాగంలో బద్రినాయక్(గుంటూరు) ప్రథమ, శ్రీను(విశాఖపట్టణం) ద్వితీయ స్థానాలు పొందారు. అండర్-19 విభాగంలో బాలకృష్ణ(శ్రీకాకుళం) ప్రథమ స్థానం సాధించాడు.

● జావెలిన్‌త్రోలో అండర్-17 విభాగంలో భరత్‌దేవ్(విశాఖపట్టణం) ప్రథమ, సంజిత్‌కుమార్(శ్రీకాకుళం) ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అండర్-19 విభాగంలో రఘు(విశాఖపట్టణం) ప్రథమస్థానంలో నిలిచారు.

చికెన్ ధరలు బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 92; డ్రెస్డ్: 139; స్కిన్‌లెస్: 159; వెన్‌కాబ్: లైవ్: 93; డ్రెస్డ్: 130; స్కిన్‌లెస్: 153, సుగుణ: లైవ్ 94; డ్రెస్డ్: 136; స్కిన్‌లెస్: 160.

అక్కడ...అక్రమం ఆ'మోదమే'!

(మొదటిపేజీ తరువాయి) పంచాయతీలో సర్వే నంబరు 206/4లో ఆక్రమణలు ఉన్నాయని పేర్కొన్నారు. 14.05 ఎకరాలు పోరంబోకు భూమిని ఆక్రమించినట్లు నివేదించారు. ఈ మేరకు ఆరుగురు వ్యక్తుల పేర్లు అందులో పేర్కొన్నారు.

ఆక్రమణలు తొలగించాలని వివరించారు. మరో వైపు తహసీల్దార్ ఎవరిపై ఫిర్యాదు చేశారో అదే వ్యక్తులు ప్రభుత్వం తమకు డీపట్టాలు మంజూరు చేసిందంటూ కోటబొమ్మాళి కోర్టును ఆశ్రయించారు. సర్వే నెంబరు 206లో డీపట్టాలు మంజూరు చేసిన వారి వివరాలు పరిశీలిస్తే అందులో వారి పేర్లు ఎక్కడా లేవు. అయినప్పటికీ వారి పేరున పట్టాలున్నాయి. అందువల్లే ముందుకెళ్లలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. జారీ చేయని పట్టాలు వారి వద్ద ఉంటే ఫోర్జరీ కేసులు నమోదు చేయకుండా అధికారులు మెత్తబడుతుండటంతో మరికొందరు అదే తీరుతో ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

శాంతిభద్రతల సమస్య

ఆకాశలఖవరంలో శాంతిభద్రతల సమస్య తీవ్రమవుతోంది. మే 20న రొయ్యల చెరువుల నిర్మాణం నిమిత్తం ప్రభుత్వ స్థలాలను కొందరు ఆక్రమించేందుకు ఇందుకు పోటీపడ్డారు. ఓ సమయంలో కర్రలతో దాడులు చేసుకున్నారు. ఇరువర్గాలకు గాయాలయ్యాయి. తాజాగా ఆగస్టు 17న పొలాలు తమవంటే తమవని ఇరువర్గాలు గొడవకు దిగారు. ఓ వర్గం ఉబాలు చేయగా, మరోవర్గం ఉబాలు చేసిన పొలాల్లో ట్రాక్టర్‌తో దుక్కు చేపట్టారు. ప్రభుత్వ స్థలాలపై ఆక్రమణలు, పెత్తందారీతనం ఇష్టారాజ్యంగా జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తుండటం సమస్య మరింత జఠిలమవుతోంది. శాంతిభద్రతల సమస్య, ఇక్కడి పరిస్థితులపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఒకరికొకరు సృష్టించుకుంటున్న దొంగపట్టాలతో ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల పరమవుతున్నాయి.

ఎందుకీ వెనుకడుగు..

ఆకాశలఖవరంలో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన రొయ్యలచెరువులను తొలగిస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.వెంకటేశ్వరరావు మార్చిలో ప్రకటించారు. అప్పటికి సాగవుతున్న రొయ్యల పంట చివరి దశలో ఉందని, కొద్ది రోజులు గడువిస్తే పంట తీసేశాక మళ్లీ వేయబోమని రైతులు వేడుకుంటే కొంత గడువిచ్చినట్లు చెప్పిన అధికారులు ఏప్రిల్‌లో మరోసారి రొయ్యలచెరువుల పరిశీలనకు వెళ్లారు. మొత్తం చెరువులన్నీ తొలగించేశామని ప్రకటించారు. స్థానికంగా పరిశీలిస్తే ఒక్కటంటే ఒక్క చెరువు గట్టు కూడా తీయలేదు. విచిత్రమేమంటే మళ్లీ కొత్తగా సాగు ప్రారంభమయింది. దీంతో మరికొన్ని ఎకరాల ప్రభుత్వ భూముల్లో రొయ్యల చెరువుల నిర్మాణం జరిగిపోతోంది. తంపర భూములు కాపాడాలని గతంలో ఆందోళన చేసిన వారిలో కొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు సమాచారం.

ఆందోళనలో రైతులు, మత్స్యకారులు

టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం, కోటబొమ్మాళి, సారవకోట, పాతపట్నం మండలాల నుంచి వచ్చే వరదనీరంతా తంపర మీదుగా సముద్రంలోకి వెళ్లాలి. ప్రస్తుతం తంపరకు అడ్డంగా రొయ్యల చెరువులు నిర్మిస్తుండటంతో వర్షపు నీరు దిగువకు వెళ్లే దారులు మూసుకుపోతున్నాయి. వర్షం వరదై పారితే దాదాపు 20,000 ఎకరాలు మునిగిపోతుందని, ఒక్క సంతబొమ్మాళి మండలంలోనే 6,000 ఎకరాలు నీటిలో మగ్గిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు స్వాతంత్ర్యానికి ముందు నుంచి తంపర ఆధారంగానే వడ్డితాండ్ర పరిసర ప్రాంతాల మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ నెలకొన్న పరిస్థితులతో చేపల వేట చేసుకునే పరిస్థితి లేకపోయిందని ఆందోళన చెందుతున్నారు. అటు నాలుగు మండలాల రైతులు, ఇటు రెండు మండలాల మత్స్యకారులు స్థానిక ఆక్రమణలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ అధికారుల్లో కదలిక లేకపోతోంది.

ఎవర్నీ ఉపేక్షించం



రొయ్యల చెరువుల ఆక్రమణలపై కఠినంగానే వ్యవహరిస్తున్నాం. ఇటీవల కొన్ని చెరువులు తొలగించాం. రైతులంతా పంటవేయబోమని మాటిచ్చారు. స్థానిక పరిస్థితులు మరోసారి పరిశీలిస్తాం. ఆక్రమణలను ఉపేక్షించేదిలేదు. అక్రమంగా నిర్మించిన చెరువుల్లో విషం కలిపేస్తాం.

– ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీవో, టెక్కలి.

కొట్టేస్తున్నా.. కట్టేస్తుంటాం..!

- అక్రమార్కుల దూకుడు
- తీరం ఒడ్డునే రొయ్యల చెరువులు
- అధికారుల మెతక వైఖరి
- కరిగిపోతున్న తీరం

బేతాళపురం (మందస), న్యూస్‌టుడే

ఏ ప్రాంతంలోనైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని తెలిసాక అధికారులు వెంటనే ఆ ఆక్రమణలను తొలగించి భూములను పరిరక్షించాలి. ఆక్రమణదారులు ఎంతటివారైనా వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. కాని మందస మండలంలోని అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఆక్రమణదారులపై అభిమానం వల్లో, అక్రమార్జనపై ప్రేమో తెలియదు కాని, వారి ఆగడాలకు అడ్డుచెప్పకుండా వంత పాడుతున్నారు. ఎప్పుడైనా ఆక్రమణలు వెలుగులోకి వస్తే వెంటనే రంగంలోకి దిగి మొక్కుబడి చర్యలు చేపట్టి చేతులు దులిపేసుకుంటున్నారు. దీంతో నెలలు గడుస్తున్నా పూర్తిస్థాయి చర్యలు చేపట్టకపోవడంతో ఆక్రమణలకు పాల్పడినవారు మళ్లీ అటువైపే అడుగులు వేస్తున్నారు. ఇదీ... మందస మండలంలోని రట్టి తీరంలో రుద్రభూమిలో చెరువుల నిర్మాణాల వ్యవహారంలో అధికారులు వ్యవహరించిన తీరు.



రట్టి తీరంలో కప్పివేయని చెరువులు

సముద్రం చెంతనే తవ్విన చెరువు

ఈ ఒక్క గట్టు తొలగించి సరిపెట్టేశారు

పరిశీలించి చర్యలు చేపడతాం



నేను ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టాను. తీరంలో ఆక్రమణల గురించి నాకేమీ తెలియదు. ఆక్రమణలకు పాల్పడిన చోటికి రెవెన్యూ పరిశీలకుడిని పంపించి ఆక్రమణలన్నింటిని పూర్తిగా తొలగింపజేస్తాం. ఆక్రమణదారులు ఎంతటివారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

పి.శ్యామసుందరరావు, తహసీల్దారు, మందస

ఒక్క గట్టు కొట్టేయడంతో సరి

బేతాళపురం పంచాయతీ రట్టి తీరంలో సర్వే నెంబరు 78/2లో 2.84 ఎకరాల రుద్రభూమిని సమీప గ్రామం సిగులపుట్టుగకు చెందిన ఓ వ్యక్తి ఆక్రమించి రొయ్యల పెంపకం కోసం అక్కడ చెరువులు తవ్వించారు. అందులో పని చేసే కూలీల కోసం రెండు చోట్ల షెడ్డులు కూడా నిర్మించారు. ఈ అక్రమంపై జూన్ 27న 'కడలితీరంలో కల్లోలం' శీర్షికన 'ఈనాడు'లో కథనం వెలువడింది. వెంటనే స్పందించిన రెవెన్యూ అధికారులు కథనం వెలువడిన రోజే ఆక్రమిత ప్రదేశానికి వెళ్లి చూశారు. దస్త్రాల ఆధారంగా ఆ ఆక్రమణలు నిజమని ధ్రువీకరించారు. అయితే చర్యలు మాత్రం మొక్కుబడిగా చేపట్టారు. అప్పటికే నాలుగు చెరువులు నిర్మించి ఉండగా వాటిలో ఒక చెరువుకు సంబంధించిన ఒకవైపు గట్టు, అక్కడ ఉన్న రెండు షెడ్డులను మాత్రమే తొలగించి చేతులు దులిపేసుకున్నారు. ఇది జరిగి దాదాపు రెండు నెలలు కావస్తుంది. ఇప్పటికీ పూర్తిస్థాయిలో తొలగింపు చర్యలు చేపట్టకపోవడంతో తీరప్రాంత ప్రజలంతా విస్తుపోతున్నారు. ఆక్రమణల తొలగింపు ఇంతేనా, ఈ మాత్రానికే అంత హడావుడి చేశారని అధికారుల తీరుపై అసహనం వ్యక్తంచేస్తున్నారు.

మళ్లీ ఆక్రమణల వైపు అడుగులు

చెరువుల అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని చెప్పిన అధికారులు ఆ ప్రాంతానికి వచ్చి రెండు నెలలు అయింది. అప్పట్లో జేసీబీ సాయంతో ఒక్క గట్టు తొలగించి ఆపేశారు. దీంతో మిగిలిన చెరువులు అలాగే ఉన్నాయి. ఆక్రమణదారుడు ఆ చెరువుల వైపు మళ్లీ తిరుగాడుతుండడంతో మరిన్ని ఆక్రమణలు వెలుస్తాయని భయపడుతున్నారు. ఆ వ్యక్తికి అధికారుల అండదండలు బాగా ఉన్నాయని అందుకే వారేమీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఆక్రమణలను పూర్తిగా తొలగించకపోతే మొత్తం తీరమంతా గుల్లవడం ఖాయమని తీరప్రాంత గ్రామాల్లోని ప్రజలు వాపోతున్నారు.

ఎత్తుకు పైఎత్తు.. అక్రమార్కులు చిత్తు

- రూ.కోటి గంజాయి కేసులో నలుగురి అరెస్టు
- మూడు వాహనాలు స్వాధీనం



గంజాయి బస్తాలను పరిశీలిస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

కాశీబుగ్గ, న్యూస్‌టుడే

గంజాయి రవాణా ముఠా వేసిన ఎత్తుకు పోలీసు యంత్రాంగం పైఎత్తులు వేయాల్సివచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆంధ్రా నుంచి ఒడిశాకు రవాణా అవుతున్న రూ.కోటి విలువ చేసే 1000 కిలోల గంజాయిని కాశీబుగ్గ పోలీస్‌లు సోమవారం పట్టుకున్న విషయం విధితమే. ఈ కేసులో నలుగురుని అరెస్ట్ చేసి, మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ జి.ఎం.త్రివిక్రమవర్మ పేర్కొన్నారు. ఈమేరకు కేసు వివరాలను ఎస్పీ కాశీబుగ్గలో మంగళవారం వివరించారు. తుని నుంచి భువనేశ్వర్‌కు వ్యానులో గంజాయి తరలిస్తున్నారని సమాచారం అందడంతో కాశీబుగ్గ డీఎస్పీ వివేకానంద, సీఐ అశోక్‌కుమార్‌ల నేతృత్వంలో పోలీస్‌బృందం పలాస మండలంలోని లక్ష్మిపురం జాతీయరహదారి టోల్‌గేటు వద్ద మాటు వేశారు. గేటు వద్దకు వ్యాను వచ్చేసరికి తనిఖీలు చేయగా అందులో పైన ఉల్లి, బంగాళదుంపలు కిందన గంజాయి బస్తాలు ఉన్నట్లు కనుగొన్నారు. వాటిని తహసీల్దార్ కల్యాణచక్రవర్తి సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. వ్యానును కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌కు తరలించి అందులోని 40 గంజాయి బస్తాలను స్టేషన్లో భద్రపరిచారు. ఉల్లి, బంగాళదుంపల బస్తాలను వ్యానులోనే ఉంచేశారు.

ఇలా ముఠా గుట్టురట్టు: గంజాయి వ్యానుతో పాటు ఒడిశా రాష్ట్రం కటక్ ప్రాంతానికి చెందిన డ్రైవర్ నిర్మల్‌కుమార్ బెహరాను పోలీసులు అదుపులోకి తీసుకొని అతని వద్దవుండే సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వ్యాను లక్ష్మిపురం టోల్‌గేటుకు సోమవారం సాయంత్రం సుమారు 6గంటల ప్రాంతంలో చేరింది. 7.30 అయినా వ్యాను ఇచ్ఛాపురం చేరకపోవడంతో డ్రైవర్ సెల్‌కు వరుసగా ఫోన్లు వచ్చాయి. దీంతో పోలీస్‌లు అప్రమత్తమై ఇచ్ఛాపురం, సోంపేట ప్రాంతాల్లో పోలీసుబృందాలను సిద్ధంచేశారు. డ్రైవర్ సెల్‌ఫోన్‌కు వచ్చిన నెంబర్లకు అతనితోనే ఫోన్ చేయించారు. వ్యానుకు ముందు ద్విచక్ర వాహనంపై జానకిరావు అనే వ్యక్తి రోడ్డు గుండా పరిశీలిస్తూ వెళ్తుంటాడు. జానకిరావు ఇచ్ఛాపురం చేరుకొని డ్రైవర్‌కు ఫోన్‌లో సంప్రదించగా వాహనం మరమ్మతుకు గురైందని, అందుకే ఆలస్యమైందని ఇచ్ఛాపురం చేరుకుంటున్నానని డ్రైవర్‌తో పోలీసులు చెప్పించారు. ఇచ్ఛాపురం ప్రాంతంలో డ్రైవర్‌తో ఫోన్లో మాట్లాడిస్తూ ద్విచక్రవాహనంపై ఉండే జానకిరావును పట్టుకున్నారు. మరోవైపు డ్రైవర్‌కు వచ్చిన మరికొన్ని నెంబర్లకు మాట్లాడించారు. ఆ సెల్‌నెంబర్ల ఆధారంగా ఇచ్ఛాపురం ప్రాంతంగా గుర్తించి అక్కడి పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. జాతీయరహదారిపై నిఘా వేయగా నలుపురంగు స్కార్పియో కారును పక్కనపెట్టి ఇద్దరు వ్యక్తులు ఉండగా ఈ సమాచారాన్ని కాశీబుగ్గ పోలీసులకు తెలియజేశారు. వారి సూచనల మేరకు రోడ్డుపై ఉండే ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్లను ఇచ్ఛాపురం పోలీస్‌లు తీసుకొని ఫోన్ చేయగా అవి గంజాయి వ్యాను డ్రైవర్ సెల్‌కు వెళ్లాయి. దీంతో ఒడిశా రాష్ట్రానికి చెందిన రాజ్‌కుమార్, అసఫ్‌అహ్మద్‌ఖాన్‌లను అదుపులోకి తీసుకొని కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ నలుగురు గంజాయిని భువనేశ్వర్ వరకు వ్యానులో తీసుకెళ్లాల్సి ఉంది. వీరినుంచి వచ్చిన సమాచారం మేరకు మరికొంతమంది కోసం పోలీసులు భువనేశ్వర్ వెళ్లారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి డ్రైవర్‌తో పాటు గంజాయి రవాణాదారులను పట్టుకున్నందుకు కాశీబుగ్గ డీఎస్పీ వివేకానంద, సీఐ అశోకుమార్‌లను ఎస్పీ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తు న్న ఎస్పీ త్రివిక్రమవర్మ (వెనుక నిందితులు)

కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం భూసేకరణపై సమీక్ష

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రణస్థలం మండం కొవ్వాడ భూసేకరణను వేగవంతం చేయాలని, ఎలాంటి వివాదాలకు తావీయకుండా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రంపై అధికారులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అటవీభూములు, డి-పట్టా భూముల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. ప్రభుత్వ, ప్రైవేటు భూములను జాగ్రత్తగా పరిశీలించి, జాబితాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. కొవ్వాడ చీఫ్ ఇంజినీర్ జి.వి.రమేష్, ఆర్డీవో బలివాడ దయానిధి, ఈఈ దేవర, తహసీల్దార్ శ్రీరాములు పాల్గొన్నారు.